AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
aashithanews | akshithatelugudaily
సోమవారం । 6 । ఏప్రిల్ । 2026 | సంపుటి : 16 సంచిక : 128 | పేజీలు : 11 | వెల: రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్




# రూ.225 కోట్లతో
# బాసర ప్రగతి

- 9 అంతస్తుల రాజగోపురం ఈశాన్యాన కోనేరు
- మూడింతలుగా దేవాలయ విస్తీర్ణం
- రూ.225 కోట్లతో బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునఃనిర్మాణం
- శృంగేరి పీఠాధిపతుల అనుమతితో పనులు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభ్యాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించు కోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టితమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేయనున్నారు.

దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారట.. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలక్ష్మి, మహాకాళి అమ్మ వార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది.

### అక్షరాభ్యాసాలతో...

జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు...

### శృంగేరి పీఠాధిపతుల అనుమతితో....

బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు. గర్భాలయం, అర్ధ మండపం, రాజ గోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు.

### విశాలంగా.. సౌకర్యంగా....

భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు...

### శిలా నిర్మాణాలు...

ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో (ఫీడింగ్ రూమ్, ఫుడ్ స్టాల్స్, టాయిలెట్స్ తదితరాలతో) 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో

మిగతా 2లో..



# తెరపైకి సరిహద్దు గ్రామాలు

- ఏపీలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపండి
- అమిత్ షాకు మంత్రి తుమ్మల లేఖ
- భద్రాచలం సమీపంలోని 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని వినతి
- పాలనా సౌలభ్యం, గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఈ నిర్ణయం అవసరం
- ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే విలీనం బిల్లు పెట్టాలని అభ్యర్థన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దం దాటినా, భద్రాచలం సరిహద్దు గ్రామాల విలీన అంశం మరోసారి చర్చనీయాంశమైంది. భద్రాచలం మండలానికి ఆనుకుని ఉండి, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ రాయడం, అటు రాజ్యసభలో రేణుకా చౌదరి కేంద్రాన్ని నిలదీయడం ఇప్పుడు

మిగతా 2లో..

# ప్రజాస్వామ్యానికి
# ప్రతీకగా కొత్త భవనం

- రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు
- శంకుస్థాపన చేసిన సీజేఐ
- రాజేంద్రనగర్‌లో తెలంగాణ హైకోర్టు జోన్-2 భవనానికి శంకుస్థాపన
- 2027 డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్–2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

మిగతా 2లో..

# గ్లోబల్ ఐటీకి
# కేరాఫ్ అడ్రస్

- స్వతంత్ర భారతంలో 'స్టార్టప్ స్టేట్' తెలంగాణ సక్సెస్
- తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష మరియు పురోగతికి నిదర్శనం
- విదేశాల్లో ఉన్న విద్యార్థులు, నిపుణులు భారత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు
- 'కొలంబియా బిజినెస్ స్కూల్'లో కేటీఆర్




**న్యూయార్క్:** స్వతంత్ర భారతదేశంలో అత్యంత విజయవంతమైన 'స్టార్టప్ స్టేట్' తెలంగాణ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) అభివర్ణించారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో గల ప్రతిష్టాత్మక 'కొలంబియా బిజినెస్ స్కూల్'లో జరిగిన 21వ వార్షిక 'ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్'లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని ఆయన వివరించారు.

'తెలంగాణ ఏర్పాటు తర్వాత దశాబ్ద కాలం పాటు జరిగిన అభివృద్ధి' గురించి కేటీఆర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ పోరాటం ద్వారా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం, తొలి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు.

"తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష మరియు పురోగతికి నిదర్శనం. మేము అవకాశాల కోసం ఎదురుచూడలేదు. వాటిని అందిపుచ్చుకునేందుకు అద్భుతమైన పాలసీలను

మిగతా 2లో..



# సమతా స్వాప్నికుడు
# జగ్జీవన్ రామ్

- దళిత గౌరవానికి కాంగ్రెస్ అంకితభావం
- 30 కోట్లతో కాచిగూడలో జగ్జీవన్ రామ్ భవన్
- లోయర్ ట్యాంక్ బండ్‌లో అంబేద్కర్ నాలెడ్జ్ పార్క్ నిర్మాణం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు కేవలం స్మరణకే పరిమితం కాకుండా, దళిత ఆత్మగౌరవ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే సంకల్పదినంగా మార్చాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం,

మిగతా 2లో..


# బ్లాక్‌అవుట్‌తో
# ఇంటర్నెట్ షట్‌డౌన్

- ఇరాన్ ప్రజలకు తెగిన సంబంధాలు
- ఇరాన్‌లో 37 రోజులుగా కొనసాగుతున్న ఇంటర్నెట్ షట్‌డౌన్
- చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన జాతీయస్థాయి బ్లాక్‌అవుట్‌గా నెట్‌బ్లాక్స్ వెల్లడి
- వీపీఎన్, శాటిలైట్ కనెక్షన్లపై కూడా కఠిన ఆంక్షలు



**అమెరికా, ఏప్రిల్ 5:** టెహ్రాన్‌పైఅమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా సైనిక దాడులు ప్రారంభించిన తర్వాత ఇరాన్‌లో విధించిన దేశవ్యాప్త ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్ ఐదో వారంలోకి ప్రవేశించింది. ఇది ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన జాతీయ స్థాయి ఇంటర్నెట్ షట్‌డౌన్‌గా రికార్డు సృష్టించిందని డిజిటల్ మానిటరింగ్ సంస్థ 'నెట్‌బ్లాక్స్' ఆదివారం

మిగతా 2లో..



# మమతా బెనర్జీకి
# కౌంట్‌డౌన్

- నరేంద్ర మోదీ

**కూచ్‌బిహార్:** పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మరింత వెడెక్కింది. కూచ్‌బిహార్‌లో ఆదివారంనాడు జరిగిన మెగా ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా, సందేశ్‌కాళి ఘటనలపై ప్రధాని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో 'మహా ఆటవిక రాజ్యం' నడుస్తోందని, ఈ ఘటనలను టీఎంసీ బాధ్యత వహించాలని అన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు.

### మమత మూల్యం చెల్లించుకోవాలి

సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్నప్పటికీ పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి చాలా దారుణంగా తయారైందని ప్రధాని విమర్శించారు. బెంగాల్ ప్రజలను టీఎంసీ లూటీ చేసిందని, మే 4న ఫలితాలు వచ్చిన తర్వాత టీఎంసీ ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి

మిగతా 2లో..

# నాదర్‌గుల్‌లో
# 7 వేల కోట్ల భారీ స్కాం

- రేవంత్ రెడ్డికి నాదర్‌గుల్ కబ్జాలు కనిపించడం లేదా?
- నాదర్‌గుల్‌లో రూ. 7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా
- హైకోర్టు తీర్పు బేఖాతరు
- ఈ భారీ భూ కుంభకోణం, కబ్జా కంపెనీల వెనుక ఉన్నది సాక్షాత్తూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి కుటుంబమే
- శిల్పా ఇన్రా్ఫ, శిల్పా రాఘవ ఇన్ఫ్రా లలో మంత్రి పొంగులేటి కొడుకు హర్షారెడ్డి, లోహిత్ రెడ్డి, స్వప్న రెడ్డి డైరెక్టర్లు
- క్రిస్టల్ మాన్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో కూడా హర్షారెడ్డి డైరెక్టర్
- పేదల ఇళ్లు కూలగొట్టే 'హైడ్రా'కు .. అధికార పార్టీ నేతల వేల కోట్ల కబ్జాలు, చెరువుల ఆక్రమణలు ఎందుకు కళ్లు కనిపించదు?
- సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాదారులను అరెస్ట్ చేసి, రైతులను భూముల్లోకి అనుమతించాలి
- మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులు, బలహీన వర్గాల భూములను అధికార పార్టీ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారు. ఒకవైపు పారిశ్రామికవేత్తల ముసుగులో, మరోవైపు కబ్జాల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక భూ కుంభకోణాలకు పాల్పడుతోంది. నాదర్‌గుల్‌లోని సర్వే

మిగతా 2లో..

# డిపెండెంట్ కార్మికుల
# జోలికి వస్తే తాట తీస్తాం

- సింగరేణిలో కార్మికుల నియామకాలపై కాదు మీ అవినీతిపై ఎంక్వైరీకి సిద్ధమా?
- రాజస్థాన్‌తో సోలార్ ఒప్పందంలో, లిథియం రిఫైనరీ కోసం అల్ట్ మిన్ అనే చిన్న సంస్థతో అగ్రిమెంట్ లో అడ్డగోలు అవినీతి
- అల్ట్ మిన్ కంపెనీతో రూ. 2250 కోట్ల ఒప్పందంపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఫైర్
- "సేవ్ సింగరేణి" రౌండ్ టేబుల్ సమావేశంలో ఐదు తీర్మానాలు




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:** సింగరేణిలో డిపెండెంట్ కార్మికుల నియామకాల జోలికి వస్తే ప్రభుత్వం తాట తీస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికుల నియామకాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల అసెంబ్లీలో స్టేట్ మెంట్ చేయటంపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల నియామకాలపై కాదు మీ ప్రభుత్వ అవినీతిపై విచారణకు సిద్ధమా అంటూ సవాల్ చేశారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆదివారం "సేవ్ సింగరేణి" రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత

మిగతా 2లో..

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY
General జనరల్
నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్

# తెరపైకి సరిహద్దు గ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

హాట్ టాపిక్‌గా మారింది.

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కీలక లేఖ రాశారు. భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలను (పురుషోత్తపట్నం, ఎట్పాక, పిచికలపాడు, కన్నాయిగూడెం, గుండాల) తెలంగాణలో విలీనం చేయాలని ఆయన కోరారు.

**పాలనా సౌలభ్యం:** ఈ గ్రామాలు భద్రాచలం టౌన్‌కు దగ్గరలో ఉండటం వల్ల, ప్రజలు ప్రతి అవసరానికి ఏపీలోని సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

**గిరిజనుల సంక్షేమం:** విలీనం ద్వారా గిరిజనుల చిక్కుముడులు వీడి, వారికి ప్రభుత్వ ఫలాలు అందుతాయి.

**తక్షణ చర్యలు:** ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే దీనిపై ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని మంత్రి కోరారు.

**పార్లమెంట్‌లో రేణుకా చౌదరి**

మరోవైపు, రాజ్యసభలో టీజీ ఎంపీ రేణుకా చౌదరి తెలంగాణ హక్కుల కోసం గళమెత్తారు. ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో ఆమె పాల్గొంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. "తెలంగాణలో ఉండాలని కోరుకున్న ప్రజలను బలవంతంగా ఏపీలో కలిపారు. ఆ ఐదు గ్రామాలను వెంటనే తెలంగాణకు అప్పగించాలి. విభజన హామీలను రాజకీయ అవసరాల కోసం వాడుకుంటూ తెలంగాణకు మొండిచేయి చూపుతున్నారు" అని ఆమె ధ్వజమెత్తారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎన్టీపీసీ వంటి విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్రం విఫలమైందని, ఈ ఆలస్యం వల్ల జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.

**విలీనం ఎందుకు ముఖ్యం?**

భద్రాచలం పట్టణం ప్రస్తుతం కేవలం కొద్దిపాటి వైశాల్యంతోనే మిగిలిపోయింది. పట్టణ విస్తరణకు భూమి లేకపోవడం, రామాలయ అవసరాలకు స్థలం కొరత ఉండటం తెలంగాణ ప్రభుత్వానికి సవాలుగా మారింది. ఏపీలో ఉన్న ఈ ఐదు గ్రామాలు భద్రాచలం మున్సిపాలిటీ పరిధిలోకి వస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానికులు కూడా కోరుకుంటున్నారు. ప్రస్తుతం అటు రాష్ట్ర మంత్రి, ఇటు పార్లమెంట్ సభ్యురాలు ఇద్దరూ ఒకే అంశంపై కేంద్రాన్ని ఒత్తిడి చేయడంతో మోదీ ప్రభుత్వం ఈ విజ్ఞప్తిపై ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కొత్త భవనం

(మొదటి పేజీ తరువాయి)

సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ,



ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని, న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మమతా బెనర్జీకి కౌంట్‌డౌన్

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని అన్నారు.

**చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్**

కేంద్రలోని బీజేపీ ఇంతవరకూ 3 లక్షల మంది సోదరీమణులను కరోడ్‌పతి దీదీలను చేసిందని, దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాల్లో మహిళలకు ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇందుకోసం తమ ప్రభుత్వం మహిళలకు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చిందని చెప్పారు. ఇందువల్ల 2020 లోక్‌సభ ఎన్నికల నుంచి పశ్చిమబెంగాల్‌తో సహా దేశవ్యాప్తంగా మహిళలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఏప్రిల్ 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుపుతున్నామని చెప్పారు. మన తల్లులు, సోదరీమణులకు 40 ఏళ్లుగా చట్టసభల్లో రిజర్వేషన్ హక్కు లేకుండా పోయిందని, ఇంకా జాప్యం జరగడం సరికాదని అన్నారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు ఇందువల్ల ఎలాంటి నష్టం జరగదని, అన్ని రాష్ట్రాలు, అందరి హక్కుల పరిరక్షణ జరుగుతుందని భరోసా ఇచ్చారు.

**టీఎంసీ సిండికేట్‌కు భయపడొద్దు**

పోలింగ్ రోజున టీఎంసీ గూండాలకు భయపడవద్దని, చట్టాన్ని నమ్మండని మోదీ కోరారు. మే 4న టీఎంసీ పాలన ముగియగానే ఆ పార్టీ గూండాలు, సిండికేట్లపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియను టీఎంసీ వ్యతిరేకిస్తోందని, రాబోయే ఎన్నికలు టీఎంసీ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని, ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా, సజావుగా నిర్వహిస్తుందనే నమ్మకం తనకు ఉందని అన్నారు. కాగా, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# బ్లాక్‌అవుట్‌తో ఇంటర్నెట్ షట్‌డౌన్

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో నెట్‌బ్లాక్స్ చేసిన పోస్ట్ ప్రకారం, ఈ షట్‌డౌన్ వరుసగా 37 రోజులుగా (864 గంటలకు పైగా) కొనసాగుతోంది. ఇంతటి తీవ్రతతో, ఇంత సుదీర్ఘకాలం పాటు కొనసాగిన ఘటన చరిత్రలో ఇదే మొదటిదని పేర్కొంది. గతంలో మయన్మార్, సూడాన్, కశ్మీర్ వంటి ప్రాంతాల్లో అంతరాయాలతో కూడిన లేదా ప్రాంతీయ షట్‌డౌన్‌లు ఉన్నప్పటికీ, సాధారణ ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ఒక దేశం ఇంతకాలం పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఉండటం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ బ్లాక్‌అవుట్‌తో ఇరాన్ ప్రజలు ప్రపంచ ఇంటర్నెట్‌కు పూర్తిగా దూరమయ్యారు. ప్రభుత్వం ఎంపిక చేసిన వారికి మాత్రమే యాక్సెస్ ఇచ్చే 'వైట్‌లిస్టింగ్' విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతరం ఇరాన్‌లోని లక్ష్యాలపై క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా పొరుగున ఉన్న గల్ఫ్ దేశాల్లోని వారి స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగుతోంది.

ఈ ఘర్షణల నేపథ్యంలో, ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలైన వీపీఎన్ శాటిలైట్ కనెక్షన్లను కూడా ఉపయోగించకుండా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించకపోవడంతో, ఇంటర్నెట్‌ను ఎప్పుడు పునరుద్ధరిస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేదు.

# డిపెండెంట్ కార్మికుల జోలికి వస్తే తాట తీస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సింగరేణి కార్మికులకు జరిగిన నష్టాన్ని కొంత పూడ్చేందుకు గత ప్రభుత్వం కొన్ని సడలింపులతో 20 వేల కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలసీపై ఎంక్వైయిరీ ఎలా చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణకు ప్రాణప్రదాయని అయిన సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి భావోద్వేగం, ప్రేమ, అవగాహన లేవంటూ ఎద్దేవా చేశారు. అందుకే వారికి కార్మికుల సమస్యలు పట్టటం లేదన్నారు. సోలార్, లిథియం రిఫైనరీ ఒప్పందాలపై విచారణకు సిద్ధమా?

సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాల చిట్టాను కవిత బయటపెట్టారు. రాజస్థాన్ ప్రభుత్వంతో సింగరేణి సంస్థ 11 వేల కోట్ల ఒప్పందం చేసుకుందని చెప్పారు. ఒక మెగా వాట్ విద్యుత్ కు అయ్యే ఖర్చుకు మూడు రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టే విధంగా అగ్రిమెంట్ చేసుకున్నారన్నారు. అదే విధంగా లిథియం రిఫైనరీ అంటూ అల్ట్ మిన్ అనే చిన్న కంపెనీతో రూ. 2250 కోట్ల ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. 27 లక్షలు కూడా ఆదాయం లేని సంస్థతో రూ. 2250 కోట్ల ఒప్పందం ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. ఈ రెండు ఒప్పందాల్లో అడ్డగోలుగా అవినీతి ఉందన్నారు. వీటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని...ఈ ఒప్పందాల వెనుక ఉన్న బడా బాబుల పేర్లు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చే జీతాల కారణంగా సంస్థపై భారం పడుతుందన్నట్లుగా డిప్యూటీ సీఎం మాట్లాడుతున్నారని...కానీ ప్రభుత్వం చేతగానీ తనంతో సింగరేణిని సర్వనాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ కుంభకోణంలో రూ. 250 కోట్లు, అదనపు ఛార్జీలు వసూలు చేయలేక వెయ్యి కోట్లకు పైగా, లీకేజీ కారణంగా 24 కోట్లు, నిబంధనల ఉల్లంఘనల కారణంగా 74 కోట్లు సింగరేణికి నష్టం చేశారని కవిత చెప్పారు. ఈ విషయం తాను కాదు కాగ్ నివేదిక వెల్లండించిందన్నారు. సింగరేణి ఓబీ కాంట్రాక్టర్లు, నాయకులు, అధికారులు, సింగరేణిలో బొగ్గు మింగిన వాళ్లపై ముందు విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు.

# నాదర్‌గుల్‌లో 7 వేల కోట్ల భారీ స్కాం

(మొదటి పేజీ తరువాయి)

నంబర్ 613 (కొత్త సర్వే నంబర్ 119) లో ఉన్న 373 ఎకరాల భూమిలో 7 వేల కోట్ల రూపాయల భారీ స్కాం జరుగుతోంది. ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దలు, మంత్రులు ఉన్నారు. రక్షకులే భక్షకులుగా మారారు.

ఈ భూములను ప్రభుత్వ భూములుగా డిక్లేర్ చేయాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లేఖ రాయగా, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో వీటిని ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీ ఐఐసికికి అప్పగించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రభుత్వం ఈ భూములను కంటికి రెప్పలా కాపాడితే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది రోజుల్లోనే రేవంత్ రెడ్డి కన్ను ఈ భూములపై పడింది.

ఈ భూముల్లో 600 మంది పేద రైతులు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈరోజు వాళ్లను భూముల్లోకి రానివ్వకుండా బౌన్సర్లను, రౌడీలను పెట్టి పోలీసుల చేత దాడులు చేయించి అక్రమ కేసులు బనాయిస్తున్నారు. కౌసల్య, మమత లాంటి మహిళా రైతులు 40 ఏళ్లుగా ఈ భూమినే నమ్ముకుని బతుకుతున్నారు. వారికి 5, 10 లక్షలు ఆశచూపి వెళ్లగొట్టాలని చూస్తున్నారు, బోర్లు, కంచెలు ధ్వంసం చేశారు.

మహిళలను రౌడీల చేత బెదిరిస్తున్నారు. పేదలకు సాయం చేయాల్సిన పోలీసులు పెద్దలకు వత్తాసు పలుకుతున్నారు. ఈ నాదర్‌గుల్ భూములు తనవని శివరాజ్ బహదూర్ అనే వ్యక్తి నిజాం కాలం నాటి మాటలు చెబుతుండగా, 2005లోనే అప్పటి ఆర్డీవో ఇది ప్రభుత్వ భూమి అని స్పష్టం చేశారు.

2017 లో సుప్రీంకోర్టు కూడా ఇది ప్రభుత్వానిదేనని చెప్పింది. రాష్ట్రంలో ఉన్న ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలు ఉండే అవకాశం లేదు. కానీ 2016లో శివరాజ్ బహదూర్ ఈ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ అనే కంపెనీలకు విక్రయించాడు. చట్టంలోని సెక్షన్ 8, సెక్షన్ 17 ప్రకారం ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా ఈ భూములను అమ్మే హక్కు ఎవరికీ లేదు. ఈ విక్రయాలు చెల్లవని, ఇది సెక్షన్ 22కూ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారు.

ఆర్డీవో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సదరు కంపెనీలు హైకోర్టుకు వెళ్లగా.. ఆర్డీవో నిర్ణయమే సరైనదని, ఈ భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్ మరియు డివిజన్ బెంచ్ (13-10-2022న) స్పష్టం చేశాయి. అమ్మిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కూడా కోర్టు సూచించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం వద్ద ఈ కేసు ఏప్రిల్ 7, 2026 విచారణకు పెండింగ్ లో ఉంది.

సుప్రీంకోర్టులో వాళ్లకు ఎలాంటి స్టే రాలేదు. కాబట్టి హైకోర్టు తీర్పే ఫైనల్. సుప్రీంకోర్టులో కందుకూరు ఆర్డీవో దాఖలు చేసిన అఫిడవిట్ లోనూ ఇది ప్రభుత్వ భూమి అనే స్పష్టం చేశారు. ఈరోజు ఉదయం భూభారతి వెబ్ సైట్ లో చూసినా ఇది ప్రభుత్వ భూమి ప్రొహిబిటెడ్ ల్యాండ్ గానే చూపిస్తోంది. ఇంత స్పష్టంగా కోర్టు తీర్పులు, చట్టాలు ఉన్నప్పటికీ కస్టోడియన్ గా ఉండి భూములను కాపాడాల్సిన ఆర్డీవో కళ్లు మూసుకున్నారు.

మార్చి 9, 10 తేదీల్లో రైతులు కందుకూరు ఆర్డీవోకు, ఎమ్మార్వోకు, రంగారెడ్డి కలెక్టర్‌కు, చివరకు హైడ్రాకు కూడా గుండాల ఆక్రమణలపై వినతిపత్రాలు ఇచ్చారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆనాటి కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం పేదలకు వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం ఇస్తే.. ఈనాటి రేవంత్ రెడ్డి రాజ్యం గుండాలతో ఆ భూములను గుంజుకుంటోంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గుండాలు, రౌడీలు ఎందుకు రాలేదు? రేవంత్ రెడ్డి రాగానే ఎందుకు వస్తున్నారు? దీని వెనుక ఉన్న దొంగలు ఎవరో స్పష్టమవుతోంది.

పత్రికల్లో వార్తలు వచ్చినా, పేద రైతులు వెళ్లి దరఖాస్తులు ఇచ్చినా హైడ్రా కళ్లు మూసుకుందంటే.. పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా? శని, ఆదివారాలు వస్తే పేదల ఇళ్లు కూలగొట్టే జీవో 99 హైడ్రా.. 7 వేల కోట్ల భూ కుంభకోణాన్ని ఎందుకు ఆపడం లేదు? నేను చెరువులను కాపాడుతున్నానని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాదర్‌గుల్ కబ్జాలు కనిపించడం లేదా? ఆ 373 ఎకరాల్లో 17 ఎకరాల లచ్చమ్మ కుంట 6 ఎకరాల బఫర్ జోన్ ఉంది. ఆ చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్స్ అన్నీ ఈ కంపెనీలు ధ్వంసం చేశాయి.

లచ్చమ్మ కుంట నిండితే అక్కడి నుంచి నాన్ చెరువు, మత్రివాని కుంట, రెడ్డి కుంట, సున్నం చెరువు, చివరకు ఇంజాపూర్ మాసం చెరువు వరకు నీళ్లు వెళ్తాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా రంగనాథ్ కు ఎందుకు వినిపించడం లేదు? హైడ్రా రంగనాథ్ అక్కడకు వెళ్లి చర్యలు తీసుకోకపోతే.. ఎమ్మెల్యేలతో కలిసి మా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే అక్కడికి వెళ్తాం. అంతేకాకుండా అక్కడ ఉన్న 80 నుంచి 100 ఎకరాల గుట్టలను 12 ఎకరాలు లింగమయ్య గుట్ట మినహా మిగతాదంతా మింగేశారు. హైదరాబాద్ నడిబొడ్డున ఇంత మైనింగ్ జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు?

ప్రతిపక్షాల మీద సిట్ లు వేసే రేవంత్ రెడ్డి దీనిపై ఎందుకు మాట్లాడరు ? ఈ కంపెనీల కబ్జాల వెనుక సాక్షాత్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. వాళు చుట్టూ ఫెన్సింగ్ వేసి బోర్డులు పెడుతున్నారు. ముందు కోహినూర్ గ్రూప్ అని, తర్వాత శిల్పా ఇన్ఫ్రా, మెగా కంపెనీ అని మార్చి మార్చి బోర్డులు పెడుతున్నారు.

కంపెనీస్ యాక్ట్ వెబ్ సైట్ ప్రకారం.. శిల్పా ఇన్ఫ్రా, శిల్పా రాఘవలలో మంత్రి పొంగులేటి కొడుకు హర్షారెడ్డి, లోహిత్ రెడ్డి, స్వప్న రెడ్డి డైరెక్టర్లుగా ఉన్నారు. మున్సిపల్ కమిషనర్ కు కాంపౌండ్ వాల్ కోసం దరఖాస్తు చేసిన క్రిస్టల్ మాన్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో కూడా హర్షారెడ్డి డైరెక్టర్ గా ఉన్నారు. ఇది ముమ్మాటికీ మంత్రి పొంగులేటి కంపెనీయే అని స్పష్టమైంది.

రెవెన్యూ మంత్రి కుటుంబ సభ్యులే ఈ కబ్జాల వెనుక ఉన్నప్పుడు ఆర్డీవో, హైడ్రా లాంటి చిన్న అధికారులు వారిని ఎలా అడ్డుకుంటారు? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే హైడ్రాను పంపించి ఆ అక్రమ కాంపౌండ్ వాల్ ను కూలగొట్టాలి. ఆక్రమించిన వారిని అరెస్ట్ చేసి దొంగలు ఎవరో బయటపెట్టాలి.

తాత ముత్తాతల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న రైతులను తిరిగి ఆ భూముల్లోకి అనుమతించాలి.

# సమతా స్వాప్నికుడు జగ్జీవన్ రామ్

(మొదటి పేజీ తరువాయి)

స్వాభిమానం అనే మహనీయుడు చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం నడుస్తోందని ఆయన స్పష్టం చేశారు.

జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ, దళితులు, పేద, అణగారిన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం దళితుల పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమని అన్నారు. జగ్జీవన్ రామ్ దళితుల గౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని చెప్పారు. కాచిగూడలోని నింబోలి అడ్డలో 30 కోట్లతో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ను నిర్మిస్తున్నామని, లోయర్ ట్యాంక్ బండ్ లో పది అంతస్తులకు తగ్గకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ పార్కును ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు అంగీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సభికుల హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పటికీ అణగారిన వర్గాల పక్షాన నిలబడిన అరుదైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అభివర్ణించారు. "అవకాశం లభిస్తే దళితుడు కూడా ఉన్నత నాయకత్వం చేపడతాడు" అనే నమ్మకాన్ని ఆయన కార్యాచరణతో నిరూపించారని అన్నారు.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా సామాజిక సమానత్వానికి పునాది వేసిందని మంత్రి తెలిపారు. రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, రిజర్వేషన్లు కాంగ్రెస్ దృక్పథంతోనే సాధ్యమయ్యాయని చెప్పారు. భూమి సంస్కరణలు, విద్యా అవకాశాల ద్వారా పేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన పారదర్శకంగా సాగుతోందని, "దళితుల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యత" అనే సంకల్పంతో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. సంక్షేమం మాత్రమే కాకుండా అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

దళిత విద్యార్థులకు ఉన్నత విద్యలో బలమైన మద్దతు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్-1, 2, 3, 4 వంటి పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

హైదరాబాద్ ట్యాంక్ బండ్ పరిసరాల్లో రూ.100 కోట్లతో 10 అంతస్తుల అంబేద్కర్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. అలాగే నిబ్మోలి గడ్డ హాస్టల్‌కు ఆధునిక సౌకర్యాలతో నూతన భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో దళితుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తూ, మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ప్రజల దగ్గరకు వెళ్లే విధానాన్ని అవలంబిస్తూ ప్రతి బలహీన వర్గానికి అండగా నిలుస్తోందన్నారు. "దళిత ఓటు కాదు... దళిత గౌరవమే ముఖ్యమని కాంగ్రెస్ నమ్మకం. కాంగ్రెస్ పాలనలో భయం కాదు - భరోసా ఉంటుంది" అని మంత్రి స్పష్టం చేశారు. సమాజంలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరేలా కృషి చేస్తూ, వివక్షలేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యమని అన్నారు.

చివరిగా, "జగ్జీవన్ రామ్ ఆశయాలకు జై, దళిత ఐక్యతే మా బలం, సామాజిక న్యాయం కాంగ్రెస్ ధర్మం" అంటూ నినాదాలు చేశారు. ప్రతి దళిత కుటుంబానికి గౌరవం, ప్రతి యువకుడికి అవకాశం కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "జగ్జీవన్ రామ్ కలల భారతాన్ని తెలంగాణలో సాకారం చేస్తాం" అని మంత్రి ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ మరియు కౌన్సిల్ విప్ అద్దంకి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామేల్, నాగరాజు, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ కాసిం, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, జేబీ రాజు, మేడి పాపయ్య, ఉత్సవ కమిటీ నేతలు, పలువురు దళిత నాయకులు కార్యక్రమానికి హాజరై బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులర్పించారు. ప్రముఖ కళాకారుడు ఏపూరి సోమన్న ఆలపించిన గీతాలు ఆహుతులను ఉర్రూతలుగుంచాయి.

# గ్లోబల్ ఐటీకి కేరాఫ్ అడ్రస్

(మొదటి పేజీ తరువాయి)

తయారు చేశాం, మౌలిక సదుపాయాలను కల్పించాం. తద్వారా పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగించి వృద్ధిని సాధించాం" అని పేర్కొన్నారు.

2027లో భారత్ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి సిద్ధమవుతున్న వేళ, కేవలం పదేళ్లలోనే తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతి గర్వకారణమని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని దేశాన్ని నడిపే నాయకత్వానికి స్పష్టత ఉంటే జవాబుదారీతనం పెరుగుతుంది, తద్వారా అభివృద్ధి వేగవంతమవుతుంది. భవిష్యత్తు గురించి కేవలం మాటలు చెప్పడం కంటే, దానిని మనమే సృష్టించడం ఉత్తమమైన మార్గం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

రాష్ట్రాలే దేశాభివృద్ధికి ఇంజన్లు అన్న ప్రాథమిక విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. భారతదేశ సమాఖ్య స్ఫూర్తిని ప్రస్తావిస్తూ.. దేశాభివృద్ధి అనేది కేవలం ఒకే రకమైన విధానాల వల్ల కాకుండా, ప్రతి రాష్ట్రం తనకున్న ప్రత్యేక బలాలను వినియోగించుకోవడం ద్వారా సాధ్యమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. "భారతదేశం 28 ఇంజన్లు కలిగిన ఒక 'ఫార్ములా 1' రేసింగ్ కార్ లాంటిది. ప్రతి రాష్ట్రం తనదైన శైలిలో అభివృద్ధి చెందుతూ దేశ ప్రగతికి తోడ్పడాలి" అని ఆయన అన్నారు. అంతర్జాతీయ పెట్టుబడి నిర్ణయాలు చివరికి రాష్ట్రాలు మరియు నగరాల స్థాయిలోనే జరుగుతాయని ఆయన గుర్తుచేశారు.

ఐటీ, మరియు పారిశ్రామిక రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించిందని తెలిపారు. 2014 నుండి 2023 మధ్య కాలంలో తెలంగాణ సాంకేతిక రంగం సాధించిన గణాంకాలను కేటీఆర్ వివరించారు. ఐటీ ఎగుమతులు రూ. 57,000 కోట్ల నుండి రూ. 2.72 లక్షల కోట్లకు పెరిగాయని, ఐటీ ఉద్యోగాల సంఖ్య 3.23 లక్షల నుండి దాదాపు 10 లక్షలకు చేరుకుందని తెలిపారు. ప్రభుత్వ వేగవంతమైన నిర్ణయాలు, పటిష్టమైన ఎకో సిస్టమ్ కారణంగానే హైదరాబాద్ గ్లోబల్ ఐటీ దిగ్గజాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని చెప్పారు. హైదరాబాద్‌లో అమెజాన్ ప్రపంచంలోనే అతిపెద్ద క్యాంపస్‌ను ఏర్పాటు చేసిందని, గూగుల్, ఆపిల్, మెటా, సేల్స్ ఫోర్స్, ఉబర్, మైక్రాన్ టెక్నాలజీ వంటి సంస్థలు తమ కీలక కార్యకలాపాలను ఇక్కడ నిర్వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు చిరునామా తెలంగాణ మారిందన్నారు. టీ-హబ్, వీ-హబ్ టీ-వర్క్స్, టాస్క్ వంటి సంస్థల ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరణలకు పెద్దపీట వేసిందని కేటీఆర్ తెలిపారు. స్కైరూట్ ఏరోస్పేస్, డార్విన్ బాక్స్, జెనోటి, హైరేడియస్ వంటి యూనికార్న్ సంస్థలు హైదరాబాద్ నుండి పుట్టుకురావడమే తెలంగాణ సత్తాకు నిదర్శనమన్నారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ప్రపంచానికే వ్యాక్సిన్ రాజధానిగా ఎదిగిందని, ప్రపంచ వ్యాక్సిన్లలో మూడో వంతు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయని ఆయన వెల్లడించారు. ఏటా 10 బిలియన్ డోసుల వ్యాక్సిన్లను తెలంగాణ ఉత్పత్తి చేస్తోందని, దేశీయ బల్క్ డ్రగ్ ఉత్పత్తిలో 40 శాతం వాటా తెలంగాణదేనని చెప్పారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల గురించి ప్రస్తావిస్తూ.. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ పర్పస్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన 'కాళేశ్వరం' ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందని వివరించారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , లైఫ్ సైన్సెస్, ఫిన్‌టెక్, అగ్రి-టెక్ వంటి రంగాల సమ్మేళనంతోనే తదుపరి వృద్ధి సాధ్యమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. విదేశాల్లో ఉన్న విద్యార్థులు, నిపుణులు భారత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. "కేవలం ఆలోచనల దగ్గర ఆగిపోకుండా వాటిని సాధించేందుకు నిబద్ధతతో కూడిన ప్రణాళికలను రూపొందించండి. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నిర్మించండి. నేటి సమస్యల పరిష్కారమే కాదు.. రేపటి అవసరాలకు తగిన సామర్థ్యాన్ని పెంపొందించుకోండి" అని పిలుపునిస్తూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# రూ.225 కోట్లతో బాసర ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంట శాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు... తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం



పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు.

**పుష్కరాలకు వచ్చే వారికి**

గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్‌లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా చేపట్టనున్నారు. ఏ ఒక్క భక్తుడు ఇబ్బంది పడకుండా అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ఉత్సవాలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పెట్ డివిజన్ మియాపూర్ అంబేద్కర్ నగర్ లో వినాయక మండప వేదిక వద్ద వారి చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. బాబు జగ్జీవన్ రామ్ భావితరాలకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేశవ్, సీతారాం, నరేందర్, యాదగిరి, గోపాల్, జ్ఞానేశ్వర్, భరత్, రాజు, వినోద్ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు

## స్వగృహంపై పార్టీ జెండాను ఎగరవేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున హుజురాబాద్ లోని తన స్వగృహంపై పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కుటుంబ సభ్యులకు భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏప్రిల్ 6, 1980న అటల్ బిహారీ వ వాజ్ పాయ్ నేతృత్వంలో స్థాపించబడిన బిజెపి , దేశ సేవ, ఆత్మ



నిర్భర భారత్ లక్ష్యంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ ఎంచుకున్న సిద్ధాంతం, భావాజాలం తోనే పార్టీ ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని , వరల్డ్ లోనే అతిపెద్ద క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి యే అన్నారు.ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని , వరుసగా 3 సార్లు కేంద్రం లో అధికారం లో వచ్చిందని, దేశంలోనే తిరుగు లేనిశక్తిగా అవతరించిందన్నారు. బీజేపీ పార్టీ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు.నేషన్ ఫస్ట్.,పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతం దేశం కోసం మన పార్టీ ఆలోచించే విధానంతోనే పార్టీ ఈ స్థితికి వచ్చిందన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, బిజెపి పట్ల ప్రజలంతా ఎంతో విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.

## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

**విద్యారంగానికి చలసాని శేఖర్ సేవలు అభినందనీయం**

**మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**

**కోదాడ, అక్షిత ప్రతినిధి:** ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉందని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని వేమూరి ఫంక్షన్ హాల్




లో అనంతగిరి మండలం వాయిల సింగారం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుని గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన చలసాని శేఖర్ అభినందన సభలో ఆమె పాల్గొని మాట్లాడారు అదేవిధంగా పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బంధువులు తదితరులు పాల్గొన్నారు

## కొమురవెల్లిలో ఘనంగా జగ్జీవన్ రావు జయంతి వేడుకలు




**కొమురవెల్లి అక్షిత న్యూస్:** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ దేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం ఆదివారం కొమురవెల్లిలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతిని కొమురవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది.లింగంపల్లి కనక రాజు బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం లింగంపల్లి కనకరాజు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో జగ్జీవన్ రావు పాత్ర అమోఘమని,ముఖ్యంగా సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన సాదాసీదా జీవనం,ఉన్నతమైన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.యువత ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలనిపిలుపునిచ్చారు. జగ్జీవన్ రావ్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పాల్గొన్నారు.


## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**



**కోదాడ, అక్షిత ప్రతినిధి:** బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం కోదాడలో స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా భారత దేశ ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గంధం బాలేంద్ర పాండు కర్రీ సుబ్బారావు వంగూరి గోపి ప్రముఖ న్యాయవాది గాలి శ్రీనివాస్ నాయుడు పంది తిరపయ్య కాజా నెమ్మాది దేవమని తది తరులు ఉన్నారు.







# విద్యా వ్యాపారంగా.. అడ్మిషన్ల దందా!

- పది పరీక్షలు పూర్తికాకముందే మొదలైన కాలేజీల లొల్లి
- విద్యార్థులను, తల్లిదండ్రులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న కార్పొరేట్ శక్తులు
- మీ పిల్లలి మా కాలేజీలోనే చేర్పించాలంటూ మాయమాటలు
- ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు ఫోన్ల మీద ఫోన్లు
- పరీక్షలు ముగియక ముందే పొద్దున్నే ఇళ్ల వద్ద ప్రత్యక్షం
- గ్రామాల్లో కాలేజీల పీఆర్వోలతో ప్రత్యేక నెట్ వర్క్
- విద్యార్థులను చేర్పించేందుకు రకరకాల ప్రలోభాలు
- ఒక్కో అడ్మిషన్కు రూ. 5వేల నుంచి రూ. 6వేల వరకు కమీషన్
- పరీక్షల వేళ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న వైనం
- రాష్ట్రంలోని విద్యాసంస్థల తీరుపై విస్మయం
- నిమ్మకు నీరెత్తినట్లు విద్యాశాఖ ఉన్నతాధికారులు

**ఉమ్మడి నల్గొండ, అక్షిత బ్యూరో:**

తెలంగాణలో పదో తరగతి విద్యార్థులు తమ జీవితంలో అత్యంత కీలకమైన వార్షిక పరీక్షలు రాస్తుండగా, మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు వారిని కేవలం లాభాలు తెచ్చిపెట్టే వ్యాపార వస్తువులుగా చూస్తూ అడ్మిషన్ల వేటను ముమ్మరం చేశాయి. పరీక్షలు ఇంకా పూర్తికాకముందే, ఫలితాలు రాకముందే సీట్ల రిజర్వే షన్ల పేరుతో కోట్లాది రూపాయల దందాను ఈ సంస్థలు సాగిస్తున్నాయి. విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీస్తూ, తల్లిదండ్రుల బలహీనతలను ఆసరాగా చేసుకుని కార్పొరేట్ శక్తులు అక్షరాన్ని అంగడి సరుకుగా మారుస్తున్నాయి.

తెలంగాణ విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకుంది. పదో తరగతి విద్యార్థులు తమ జీవితంలో అత్యంత కీలకమైన వార్షిక పరీక్షలు రాస్తున్నారు. అయితే, విద్యార్థుల ఏరా గ్రతను దెబ్బతీస్తూ, వారి భవిష్యత్తును వ్యాపార పస్తువుగా మారుస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ ల వేటను ముమ్మరం చేశాయి. పరీక్షలు ఇంకా పూర్తి కాకముందే, ఫలితాలు రాకముందే సీటు రిజర్వేషన్ పేరుతో కోట్లాది రూపాయల దందాను ఈ సంస్థలు సాగిస్తున్నాయి. తల్లితండ్రుల బలహీనతలను ఆసరాగా చేసుకొని, విద్యా స్థలపై మానసిక యుద్ధం ప్రకటిస్తున్నాయి.

### డేటా చోరీ.. ఫోన్ల మోత

విద్యార్థుల వ్యక్తిగత సమాచారం, ఫోన్ నంబర్లు, ఇన్ కార్పొరేట్ కాలేజీల చేతుల్లోకి ఎలా చెళ్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. స్కూళ్ల నుంచి లేదా ఇతర మార్గాల ద్వారా డేటాను సేకరిస్తున్న ఈ సంస్థలు, తెల్లనాడు అబ్బాయి. అమ్మాయిల నాయికి మంచి మార్కులు జాము నుంచే ఫోన్ల మోత మోగిస్తున్నాయి. మీ వస్తాయి. మా దగ్గర ఇప్పుడే సీలు బుక్ చేసుకుంటే ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తాం అంటూ చూపుతున్నాయి. ఒక కాలేజీకి కారంచే మరో కాలేజీ నుంచి ఫోన్లు వస్తుండటంతో తల్లిదండ్రులు విసిగిపోతున్నారు.

### గ్రామాల్లో పీఆర్ టీంలు ..

కేవలం పోన్లకే పరిమితం కాకుండా. ఈ శాలేజీలు ప్రత్యేకంగా అడ్మిషన్ టీంలను రంగంలోకి దించాయి. ఒక్కో మండలానికి. ఒక్కో గ్రామానికి పీర్లను కేటాయించి ఇంటింటికీ పంపిస్తున్నారు. వీరు కేవలం విద్యా నేత్తలు కాదు. పక్కా సేల్స్ మెన్ లాగా స్వరహారి స్తున్నారు. మా కాలేజీలో చేరితేనే మీ పిల్లాడు. డాక్టర్ అవుతారు లేదా ఇంజనీర్ అవతాడు అని సమ్మిస్తున్నారు. ఒక్కో అడ్మిషన్ చేయించినందుకు ఈ ఏజెంట్లుడు రూ. 5వేట నుంచి రూ వేల వరకు కమీషన్ ముడుతోంది. దీంతో వాడు విద్యార్థుల ఆళ్ల ముందు తిష్ట వేస్తున్నారు.

### జాయిన్ అయ్యాక అదనపు వసూళ్లే..

అడ్మిషన్ సమయంలో చెప్పే ఫీజుకు, చేసిన తర్వాత వసూలు చేసే ఫీజుకు అస్సలు పొంతన ఉంచదు. అడ్మిషన్ ఫీజు కాకుండా ఏసి చార్జీలు, మెటీరియల్ ఫీజు: ఎగ్జామినేషన్ ఫీజు, స్పెసల్ కోచింగ్ ఫీజు అంటు జాబితాను పెంచుకుంటూ పోతారు. మొదట రూ.10వేలు లేదా రూ. 20వేలు కట్టి సీటు రిజర్వ్ చేసుకోమంటారు. ఒకవేళ విద్యార్థి వేరే కాటేజీకి వెళ్లాలి అనుకుంటే ఆ డబ్బును తిరిగి ఇచ్చే ప్రసక్తే ఉండదు. పాత ర్యాంకులను ఎవరో సాధించిన విజయాలు తమవే అని ప్రచారం చేసుకుంటూ విజయాలను తమనే అని ప్రచారం చేసుకుంటూ అడ్మిషన్ల కోసం తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారు.

### ఒత్తిడిలో విద్యార్థులు ఆందోళనలో తల్లిదండ్రులు

పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఉండాల్సిన విద్యార్థులు ఈ కాలేజీల వేధింపులతో మానసిన ఒత్తిడికి లోనవుతున్నారు. నువ్వు ఆ కాలేజీకి వెళ్తావా? ఈ కాలేజీకి వెళ్తావా? అంటూ తల్లిదండ్రులు అడిగే ప్రశ్నలు వారి ఏకాగ్రతను దెబ్బతీస్తున్నాయి. చదువు కంటే అడ్మిషన్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న ఈ కార్పొరేట్ సంస్కృతి వల్ల విద్యార్థుల సృజనాత్మకత నశిస్తుందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు.

### నిమ్మకు నీరెత్తినట్లుగా విద్యాశాఖ

అడ్మిషన్ల దందా జరుగుతున్నా, ఇంటర్మీడియట్ రాష్ట్ర వ్యాప్తంగా అంత పెద్ద ఎత్తున అక్రమ అడ్మిషన్ల దందా జరుగుతున్న ఇంటర్మీడియట్ బోర్డు లేదా విద్యాశాఖ ఉన్నతాదికారులు ఎందుకు స్పందించడం లేదనేది మింగుడుపడని అంశం. నిబంధనల ప్రకారం విద్యా సంవత్సరం ముగిసి, ఫలితాలు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ప్రారంభించాలి. ప్రైవేట్ కాలేజీల ప్రచారాలపై ఆంక్షలు ఉండాలి. కానీ, క్షేత్రస్థాయిలో అధితారులు ఈ కాలేజీల యాజమాన్యాలతో చేతులు కలిపి మామూళ్ల మత్తులో మునిగిపోయారనే ఆరోపణలు వస్తున్నాయి.

### గుర్తింపు రద్దు చేయాలి..

ఇప్పటికైనా విద్యాశాల ఉన్నతాదికారులు స్పందించి, పరీక్షలు ముగిసే వరకు ఏ కాలేజీ కూడా అడ్మిషన్లు తీసు కోకుండా, విద్యార్థులను వేధించకుండా కఠినమైన ఆదేశాలు జారీ చేయాలి. నిబంధనలు ఉల్లంఘించే కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్య అనేది ఒక పవిత్రమైన ప్రక్రియ. దానిని కేవలం లాభాపేక్షాలతో కూడిన వ్యాపారంగా మార్చేస్తున్న కార్పొరేట్ శక్తులపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే సామాన్య మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ఈ అడ్మిషన దందాలో బుగ్గిపాలయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది.

## జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం...

**జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధాని గా దేశానికి 30 ఏళ్లు సేవలందించిన జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేడిపల్లి సత్యం మాట్లాడారు. మహనీయుల మాదిరి మనం కూడా ఉన్నతంగా ఆలోచించి గొప్ప పనులు చేయాలని సూచించారు. ఇండో పాక్ యుద్ధ సమయంలో దేశాన్ని కరువు నుంచి కాపాడిన మహనీయుడని జగ్జీవన్ రామును కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన లోనూ జగ్జీవన్ రామ్ కుమార్తె అప్పటి లోక్ సభ స్పీకర్ కీలక పాత్ర పోషించి బిల్లు పాస్ చేయించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. దళితులకు ఇందిరమ్మ ఇల్లు, అసైన్డ్ భూములు ఇచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ హయాంలో ఎస్సీ వర్గీకరణ జరిగిందని.. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించడంతో నేడు అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు.మీ సమస్యలను మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. దేశానికి జగ్జీవన్ రామ్ అందించిన సేవలు వెలకట్టలేనివని.. ఆ మహనీయుడు స్ఫూర్తితో ముందుకు సాగుదామని పేర్కొన్నారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ న్యాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశానికి 30 ఏళ్లు సేవలందించిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. సమానత్వం కోసం ఎంతో కృషి చేశాడని వివరించారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, పరిహారం అందించే విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.







స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే దేశ అభివృద్ధి కోసం మనం చేసే వృత్తిలో బలహీన వర్గాలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మహనీయుల ఆలోచనలు, పనులను స్ఫూర్తిగా తీసుకొని మన హక్కులు, విధులు తెలుసుకోవాలన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురు, సంక్షేమ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న పలువురికి ప్రోత్సాహకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల (రెవెన్యూ) కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్‌లో సిపిఐ, ఏఐటీయూసీ కౌన్సిల్ సమావేశం

**గెలిచిన కౌన్సిలర్లకు ఘన సన్మానం**

**మున్సిపల్ సమస్యల పరిష్కారంపై దృష్టి**

**ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచన**

**ప్రజల విశ్వాసానికి ధన్యవాదాలు తెలిపిన నేతలు**




**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**

రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం ఏఐటీయూసీ సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన సిపిఐ కౌన్సిలర్లు, వైస్ చైర్మన్‌లను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గెలుపొందిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ సమస్యలను పరిష్కరిస్తూ పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు మిట్టపెల్లి పౌల్, కాదండి సాంబయ్య, మామిడి గోపి, పెరక సంపత్, ఎగూడ మొండి, సిపిఐ నాయకులు మెరుగు రాజేశం, రవి, ముటుకుల రాజు, గుమస మల్లేష్, ఏఐటీయూసీ నాయకులు గాండ్ల సంపత్, హరి ముకుంద రెడ్డి, ఎండీ హుస్సేన్, గాజుల మణెమ్మ, గాజుల దివ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు కొడగాని సాంబయ్య, మద్దెల శంకర్, మినుగు ముని తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన వార్డ్ మెంబర్ ముక్క అనిల్...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామ వార్డు మెంబర్ ముక్క అనిల్ నూతనంగా నంగునూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన దేవులపల్లి యాదగిరి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు



భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ముక్క అనిల్, కాటం బాలకిషన్, ఆకారం మోష, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
Editorial ఎడిటోరియల్

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక



**ఉపాధ్యక్షులుగా రజినీకాంత్, గోధుమల శ్రీనివాసరావు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఉపాధ్యక్షులుగా కొండ్రు రజినీకాంత్, గోధుమల శ్రీనివాసరావులు నియమితులైనారు. జిల్లా జిల్లా కమిటీ మెంబర్ గా గాలి రాము ని నియమించినట్లు

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బట్టు రాజేందర్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులు ఇచ్చిన హామీలు అమలు చేస్తే రేవంత్ రెడ్డి ఫోటో పెట్టి పూజిస్తారని తెలిపారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే నిలబెట్టుకోవాలని సూచించారు.

## జూనియర్ సివిల్ జడ్జిగా కలువల సుకన్య

**- దళిత వర్గానికి గర్వకారణం**



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ 13వ వార్డుకు చెందిన దళిత వర్గానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి వచ్చిన కలువల సుకన్య జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం గర్వకారణమని దళిత నాయకుడు పలిగిరి కనకరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలువల రమేష్, నిర్మల దంపతుల కుమార్తె అయిన సుకన్య తన కృషి, పట్టుదలతో ఈ ప్రతిష్టాత్మక స్థానం సాధించడం ఆనందదాయకమని తెలిపారు. సుకన్య వంటి ప్రతిభావంతులు సమాజానికి మార్గదర్శకులని, వారిని ప్రోత్సహించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం సుకన్యను శాలువాతో సత్కరించి, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం స్వీట్లు తినిపించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాచర్ల సరేష్, రేణుకుంట్ల పోషం, ఉయ్యాల లింగమూర్తి పాల్గొని సుకన్యను అభినందించారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కి నివాళులర్పించిన బీసీ సమాజ్



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి నివాళులు బీసీ సమాజ్ మరియు కుల సంఘ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది..

ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ కేవలం జాతీయ స్థాయి నాయకుడు మాత్రమే కాదు అత్యంత సమర్థుడైన పరిపాలనా దక్షుడైన బహుజన మహానేత అని పేర్కొన్నారు. అణగారిన వర్గం నుండి ఎదిగి దేశంలోని అత్యున్నత పరిపాలనా స్థాయికి చేరిన ఆయన జీవితం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు ఆదర్శనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ జాక్ కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్, గాయకుడు గోపాల్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బి టి ఎఫ్ అధ్యక్షుడు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం చేర్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మెడిశెట్టి ఉమా పాలకవర్గంతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ ఫోటోకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎజాజ్ అహ్మద్, వీరబత్తిని సదానందం, కమలాపురం గీతాంజలి, బి. సురేష్, పోతుగంటి ప్రసాద్, మహమ్మద్ సఫియా బేగం మరియు మున్సిపాలిటీ మేనేజర్ జె. ప్రభాకర్, మునిసిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

తిమ్మయి పల్లి గ్రామంలోని రెడ్డి కాలనీలో చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చల్లారం రమ్య -సుధాకర్ రెడ్డి ఆదివారం బాటసారుల దహార్తిని తీర్చడానికి వారి సౌకర్యార్థం




చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ శ్రీ బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చల్లారం సుధాకర్ రెడ్డి గ్రామంలో చేస్తూ చేస్తున్న సేవలు అభినందనీయమని, చలివేంద్రం ఏర్పాటుతో ఎండాకాలం దృశ్య బాటసారు లకు దాహం తీరుస్తుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని అవుసలి కుంట గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర సమరయోధులు భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు పంచాయతీ




కార్యదర్శి ఎన్ చంద్రయ్య, వార్డు సభ్యులు మషన్న, సంగిశెట్టి గౌతం కుమార్, రామస్వామి, శాంతమ్మ, అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమా, చెన్నమ్మ, ఆశా కార్యకర్త వరలక్ష్మి, గ్రామ యువకులు స్వామి, పావనం గోపి, హుస్సేన్, జిపి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సూచించిన మార్గంలో నడవాలి

**శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపు**

**వికారాబాద్, అక్షిత బ్యూరో:**

వికారాబాద్ పట్టణంలో జరిగిన స్వాతంత్ర్య సమర యోధులు, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని స్పీకర్ మాట్లాడుతూ...

సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త, దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ఉప ప్రధానిగా సుదీర్ఘ కాలం దేశానికి సేవలు చేశారని ఆయన తెలిపారు. స్వాతంత్రోద్యమం సందర్భంగా క్విట్ ఇండియా, సత్యాగ్రహం తదితర కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని జైలుకు వెళ్లారని, 1935లో అంటరానితనం పారదోలేందుకు, ప్రజలందరికి సమానత్వం కోసం "ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్"అనే సంస్థ ఏర్పాటులో బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ పాత్ర పోషించారని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలిసి సామాజిక న్యాయం కోసం తన వంతు కృషి చేశారని తద్వారా రాజ్యాంగ ఫలాలు దేశంలోని అట్టడుగు వర్గాలకు అందడంలో ఆయన భూమిక పోషించారని తెలిపారు. 1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా సేనలను నడిపించి బంగ్లాదేశ్ ఏర్పాటులో ఆయన కీలకపాత్ర పోషించారని స్పీకర్ తెలిపారు. 1974 లో ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో "హరిత విప్లవం" తీసుకురావడంలో బాబు జగజ్జీవన్ రామ్ క్రియాశీలక పాత్ర అని చెప్పారు . సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడని ఆయన చూపించిన సమానత్వం, సామాజిక న్యాయం అవకాశాల సమాన పంపిణీకి దారితీసిందని ఆయన అన్నారు. దేశ నిర్మాణంలో ముఖ్యంగా వ్యవసాయం, కార్మిక రంగాల అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయం సభాపతి కొనియాడారుబాబు జగజ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుని వారి జయంతిని సమానత్వ దినోత్సవంగా ప్రతి ఏటా ఏప్రిల్ 5 వ తేదీన దేశ వ్యాప్తంగా జరుపుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.




బాబు జగజ్జీవన్ రామ్ ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలు, కులాల వారికి సమానంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడి గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణి ఇవన్నీ కూడా అన్ని వర్గాలకు సమంగా అందుతున్నాయి. అదేవిధంగా బిసి లకు 42 శాతం వరకు రిజర్వేషన్ల పెంపు నిర్ణయం, దేశంలోనే మొదటగా ఎస్సీ ల వర్గీకరణ కూడా తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిందని ఆయన తెలిపారు. పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. పదేళ్ళ తరువాత బడుగు బలహీన వర్గాల పిల్లలు ఆశ్రయం పొందే ప్రభుత్వ హాస్టల్ లలో కాస్మోటిక్ చార్జీలను 200 శాతం, డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని స్పీకర్

ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ... జ్ఞానాన్ని పెంపొందించేందుకు వీలుగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలంటే విద్య ద్వారానే సాధ్యమని దీనిపై ఎక్కువ శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడమే కాకుండా స్వతంత్ర భారత రాజకీయాల్లో ఎన్నో ఉన్నత పదవుల్లో ఉండి హరిత విప్లవ ఉద్యమం, ఇండియా



పాకిస్థాన్ యుద్ధ సమయం ప్రధాన పాత్ర పోషించారని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... ప్రజలందరికీ సమాన అవకాశాలు కలగాలని ఎంతో మంది మహనీయులు కృషి చేశారన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర పోరాటాలలో పాల్గొనమే కాకుండా ప్రత్యక్షంగా ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహా వ్యక్తిగా ఆమె కొనియాడారు. పోలీస్ శాఖ పరంగా నిస్వార్థంగా ప్రజలందరికీ సేవలు చేస్తామని ఆమె అన్నారు. ముందుగా బిజేఆర్ చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్పీకర్ ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, ఎస్పీ స్నేహ మెహ్రా, ఎమ్మెల్యే యాదయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయంతి ఉత్సవాల్లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య , వైస్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్, ఎస్సీడి డబ్ల్యూఓ జైపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి రామచంద్రయ్య, పుష్పా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఉపయోగపడే అనేక చట్టాలు తీసుకొచ్చారు

**అట్టడుగు,అణగారిన వర్గాల వారికి చేసిన సేవ ఎనలేనిది**

**జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా న్యూ బస్టాండ్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి సభా వేదికపై ఏర్పాటు చేసిన ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్,అడిషనల్ ఎస్పీతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని,బాబు జగ్జీవన్ రామ్ విద్య అభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని,వివక్షత నుండి పోరాట ప్రతిమ మొదలు పెట్టారని గుర్తు చేశారు. మదన మోహన మాలవ్య బెనారస్ యూనివర్సిటీలో ఇంటర్మీడియట్, బెంగాల్లో డిగ్రీ చదివారని తెలిపారు. మొదట స్వాతంత్ర ఉద్యమం బెంగాల్ నుండి ప్రారంభమైనదని,బాబు జగ్జీవన్ రామ్ బెంగాల్ లో చదువుకోవడం వలన అక్కడి ఉద్యమాలలో దళితులను, అణగారిన ఆట్టడుగు వర్గాల వారిని ఏకం చేసి అనేక ఉద్యమాలలో పాల్గొని,వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు. 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్లో అనేక కీలకమైన పదవులు కార్మిక, వ్యవసాయ,రైల్వే,రక్షణ శాఖలు అనుభవించి ఆ పదవులకు వన్నె తీసుకొచ్చారని కార్మికుల




కోసం అనేక చట్టాలు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేశారని చెప్పారు. ఇండోపాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ అట్టి యుద్ధాన్ని పటిష్టంగా ఎదుర్కొన్నారని వివరించారు. సమాజంలో అట్టడుగు బలహీన వర్గాల వ్యత్యాసం ఉండకూడదని,సమ సమాజ స్థాపన జరగాలని తలంచినట్లు తెలిపారు. అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వారి యొక్క ఆశయాలను, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అయన అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మొదటిసారి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని, జగ్జీవన్ రామ్ చాలా గొప్ప వ్యక్తి అని,సుదీర్ఘకాలం బడుగు, బలహీన,అణగారిన వర్గాల వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. సుదీర్ఘకాలం మంత్రి పదవిలో పనిచేసి కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చారని అన్నారు. అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప మహనీయులని, స్వాతంత్ర ఉద్యమంలో



పాల్గొన్నారని 50 ఏళ్ళు ప్రజా జీవితంలో ఉండి స్వప్రయోజనాల కోసం పదవులు అనుభవించ లేదన్నారు. దేశానికి సేవ చేసిన గొప్ప మహనీయుడని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గం నుండి పదవులు మొదలుకొని తన జీవిత చర్మాంకం వరకు కూడ దేశానికి సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకట రమణ,ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి,వైస్ చైర్మన్ షఫీఉల్లా,తాసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం,ములకలపల్లి రాములు, నెమ్మది బిక్షం,నెమ్మది వెంకటేశ్వర్లు,చల్లమల నరసింహా,డాక్టర్ రామ్మూర్తి, టిఎస్జీవోస్ జిల్లా ప్రెసిడెంట్ జానీ మియా,సెక్రటరీ దున్న శ్యామ్, గోపి,అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు,వివిధ సంఘాల నాయకులు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్య వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఆరోగ్య వారోత్సవాల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఆదేశించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

ఆరోగ్య వారోత్సవాల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజులపాటు ఆరోగ్యానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6 వ తేదీన న ఫుడ్ సేఫ్టీ ఆహార భద్రతపై దృష్టి పెట్టి ఆహార కల్తీ వల్ల వచ్చే జబ్బుల గురించి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి నిర్వహించాలన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో పనిచేసే ఫుడ్ హాండ్లర్స్ కుక్స్‌కి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. స్ట్రీట్ వెండర్స్‌కి గుర్తింపు పత్రం, శిక్షణ ఇవ్వాలన్నారు.

7వ తేదీన న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

8వ తేదీ న సురక్షిత మాతృత్వ దినోత్సవం సందర్భంగా గర్భిణీల చెకప్, సి సెక్షన్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, లింగ నిర్ధారణ చట్టం గురించి వివిధ భాగస్వాముల తో ఐ డి ఓ సి లో వర్క్ షాప్ నిర్వహించాలని సూచించారు. 9వ తేదీ న ఎయిడ్స్ అవేర్నెస్ రెడ్ రన్ వాక్ ఏదీ/ఎ×ఎ హై రిస్క్ గ్రామాల్లో స్క్రీనింగ్, హెచ్ఐవి బాధిత పిల్లలకు పోషకాహార పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.

10 వ తేదీ న హోమియోపతి అండ్ ఆయుష్ డే సందర్భంగా జిల్లా కేంద్రాల్లో యోగా డిమానిస్ట్రేషన్ ,హోమియోపతి మెడికల్ క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు.

11వ తేదీన డ్రగ్ నియంత్రణ విభాగం ద్వారా ప్రజలకు మందుల వినియోగంపై అవగాహన, డ్రగ్ అబ్యూస్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలను వివిధ విభాగాల బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని డిఎంహెచ్ఓ రవికుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు.




## పవన్ నేచర్ క్యూర్ తరఫున ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** ఖమ్మం నగరంలో స్థానిక పేవిలియన్ గ్రౌండ్ నందు ఆదివారం ఉదయం

పవన్ నేచర్ క్యూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమానికి ప్రాంతంలోని అనేక మంది ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి వచ్చిన వారికి అక్కడికక్కడే చికిత్స అందించడంతో పాటు ఆరోగ్యంపై అవసరమైన సలహాలు కూడా ఇవ్వడం జరిగింది. పలువురు రోగులకు తక్షణ ఉపశమనం లభించడం విశేషం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రాకం శ్యామ్ బాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యక్రమం మొత్తం పర్యవేక్షించారు. వారి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం సజావుగా సాగి ప్రజలకు ఎంతో ఉపయోగ పడింది. ఆక్యు పంక్చర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పవన్ నేచర్ క్యూర్ ఆశ్వర్యంలో వివిధ అనారోగ్యములపై ప్రాక్టికల్‌గా అవగాహన కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.





## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కొమురవెల్లి, అక్షిత న్యూస్:** కోమురవెల్లి మండలంలో గల గురువన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భారత మాజీ ఉప ప్రధాని,అణగారిన వర్గాల ఆశాజ్యోతి,బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మన గ్రామ సర్పంచ్ బుడిగె జహంగీర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి,జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.సామాజిక సమానత్వం కోసం, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆయన పడ్డ శ్రమను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా దేశంలో హరిత విప్లవం తీసుకురావడంలో మరియు వ్యవసాయ రంగం బలోపేతం చేయడంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సతీష్, వార్డు సభ్యులు, గ్రామ యువకులుమకిలినవీన్, బాలకనకయ్య,అనిల్,శ్రీశైలం, అఖిల్,సాయి, మరియు పంచాయితీ సిబ్బంది పాల్గొని జగ్జీవన్ రామ్ కి నివాళులర్పించారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి

### చైర్ పర్సన్‌గా అంకం మౌనిక, వైస్ చైర్మన్‌గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ఎన్నిక

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**

ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా అంకం మౌనిక, వైస్ చైర్మన్‌గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్‌లు ఎన్నికయ్యారు. కౌన్సిలర్లు.. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తమ చేతులు ఎత్తి మద్దతు తెలియజేశారు.

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఓటు వేశారు.

ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయా హుస్సేన్ లు ప్రమాణ స్వీకారం చేశారు.



అనంతరం అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ ఎన్నిక సందర్భంగా బందోబస్తు ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి లు పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**



భారత దేశానికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడు మాజీ ఉప ప్రధాన మంత్రి, భారతదేశ మొట్ట మొదటి కార్మిక శాఖ మాత్యులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆయన చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.


ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ

బాబు జగ్జీవన్ రామ్ గారు స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయ సాధనలో ప్రముఖ పాత్ర పోషించిన నాయకుడిగా చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.అలాగే ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ పోలీసు అధికారులకు సూచించారు.

## జనప్రియ నగర్ ఫేజ్ 1లో ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ పాదయాత్ర..

**హాఫీజ్‌పేట్, అక్షిత ప్రతినిధి..**

హాఫీజ్ పెట్ డివిజన్ జనప్రియ నగర్ ఫేజ్ 1లో కాలనీ అసోసియేషన్ వారితో కలిసి ప్రజా సమస్యలపై హఫీజ్పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ వారు పలు సమస్యలపై లిఖితపూర్వకముగా నిమ్మల రామకృష్ణ గౌడ్‌కి అందజేయడం జరిగింది..అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన



పరిష్కరిస్తామని కాలనీ అసోసియేషన్ వారికి నాయకులు చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ తో పాటు సీనియర్ నాయకులు వాల హరీష్ రావు,మిద్దెల మల్లారెడ్డి, జమీర్, సాబర్ ,బాబుమోహన్ మల్లేష్, రాజు, మెహరాజ్,గౌతమ్, ఆకాష్ మరియూ కాలనీ అధ్యక్షులు జయసూర్యతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలి

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని మహబూబ్ నగర్ ఎం.పి.డి. కె అరుణ అన్నారు.ఆదివారం అంబేద్కర్ కళాభవన్ లో డా.బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ సమాజం లోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు.

స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారని, తదనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా సేవలందించి, ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని తెలిపారు. దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు.

బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి.,బలహీన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు. వివరించారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంక్ గ్యారంటీ లేకుండా రూ.10 లక్షల నుంచి రూ.1 కోటి వరకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రధానమంత్రి అనుసూచి జాతి అభ్యుదయ యోజన ద్వారా ఎస్సీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా తక్కువ వడ్డీతో చిన్న వ్యాపారులకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. యశస్వి పథకం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ,



మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా విదేశాల్లో మాస్టర్స్, పీహెచ్‌డీ చదువులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పి.ఎం. దక్ష పథకం ద్వారా ఎస్సీ యువతకు నైపుణ్య శిక్షణతో పాటు నెలకు రూ.1500 స్టైఫండ్ అందిస్తున్నట్లు తెలిపారు. మురుగునీటి శుద్ధి కార్మికుల సంక్షేమానికి కూడా కేంద్రం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామ స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు. కార్మిక, వ్యవసాయ, రక్షణ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కొరకు మనం అందరం కలిసి పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాలు లేవనెత్తిన సమస్యలను అధికారులతో చర్చించి సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. జిల్లా అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థుల సంక్షేమం కోసం హాస్టళ్లలో మెరుగైన భోజనం, వసతి, ఆర్.ఓ నీటి ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఎస్సీ కమ్యూనిటీ హాల్లో, ప్రతి రెండు వార్డులకు ఒక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మేయర్ జి. మమత, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రూ నాయక్, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## చెరువుల పునరుద్ధరణ... మురికి నీటి నిర్మూలనకు సమగ్ర చర్యలు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### అమృత్ 2.0 పథకం ద్వారా 202.42 లక్షలతో చెరువుల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన

### అదనంగా 4.75 కోట్లు హెచ్చించి ఎర్రగుంట చెరువు సమగ్ర అభివృద్ధి

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:**

మహబూబ్ నగర్ పట్టణ అభివృద్ధిలో భాగంగా అమృత్ 2.0 పథకం కింద చెరువుల పునరుద్ధరణతో పాటు మురికి నీటి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ పథకం ద్వారా ?202.42 లక్షల వ్యయంతో పట్టణంలోని చెరువుల అభివృద్ధి, మురికి నీటిని పట్టణం నుంచి బయటకు తరలించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణంలో మురికి నీరు నిల్వ కాకుండా బయటకు పంపించేందుకు సమగ్ర డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అర్బన్ లోకల్ బాడీల భాగస్వామ్యంతో మూడు స్థాయిల పరిపాలనా వ్యవస్థ



ద్వారా పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో ఎర్రగుంట పరిసర ప్రాంతం అస్తవ్యస్తంగా ఉండేదని, ప్రస్తుతం సీసీ రోడ్లు నిర్మించడం ద్వారా దేవాలయం పరిసర ప్రాంతం అభివృద్ధి చెంది, ప్రజలు సులభంగా చేరుకుని పూజలు నిర్వహించే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ముఖ్యంగా మురికి నీరు ఎర్రగుంట చెరువులోకి చేరకుండా దారి మళ్లించే చర్యలు చేపట్టామని, ఎంపి డికె అరుణతో కలిసి ఈ పనులకు 2.02 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. అదనంగా భవిష్యత్తులో 4.75 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దేందుకు వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి ప్రదేశాలు, హరిత వాతావరణం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సాయంత్ర సమయంలో సురక్షితంగా వచ్చి విశ్రాంతిగా గడిపే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.

అలాగే పెద్ద చెరువులోకి కూడా మురికి నీరు చేరకుండా నిరోధక చర్యలు తీసుకుంటున్నామని, కొన్ని పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నప్పటికీ త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

ఎస్‌టీపీలు (నిర్మాణం కూడా అమృత్ పథకంలో భాగంగానే చేపడుతున్నట్లు వెల్లడించారు. భూసేకరణలో కొంత ఇబ్బందులు ఎదురైనప్పటికీ వాటిని త్వరలో పరిష్కరించి పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్ నగర్‌ను నెంబర్ వన్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కార్పొరేటర్ వెన్నెల రఘు, నాయకులు మైత్రి యాదయ్య, శ్రవణ్ కుమార్, రమేష్, గోపాల్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

### - జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:**

డా.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి.అహ్మద్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తో కలిసి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేశారని, సంఘసంస్కర్తగా, స్వాతంత్ర సమర యోధుడిగా, గొప్ప పరిపాలన దక్షుడిగా నిన్న వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. దేశానికి మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలు అందించిన గొప్ప మేధావి అని, నేటి తరానికి ఆదర్శనీయులని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగించి జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని తెలిపారు.

అసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, సమానత్వం, సమన్యాయం, ఐక్యత కోసం బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గం ఆదర్శనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జి షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి యం.అశోక్, కుల సంఘాల ప్రతినిధులు కేశవరావు, సిడాం అర్జు, గంగుబాయి, గణేష్, శంకర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY www.aakshitha.com
సోమవారం, 6, ఏప్రిల్, 2026
www.aakshitha.com




# ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

**జగిత్యాల అక్షితబ్యూరో:**

జగిత్యాల జిల్లా లోని పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో 2026 ఏప్రిల్ 05 ఆదివారం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రాం కు 117 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వత్తి వెలిగించి నివాళులు అర్పించారు. హాజరైన ఉపాధ్యాయులతో డిఇఓ కె రాము మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం అణగారిన వర్గాలకు అలుపెరుగకుండా అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దర్శకుడు అని సామాజిక న్యాయం కోసం పరితపించిన సామాజిక వేత్త అని దాదాపు 50 సంవత్సరాలు ఎంపీ గా ఓటమి అనేది ఎరుగని రాజనీతిజ్ఞుడు అని, కార్మిక సంఘాల హక్కుల కోసం పోరాడారని మనమందరం కూడా బాబూ జగ్జీవన్ రాంని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవచేసే బాధ్యతను తీసుకొని కృషి చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్ మూల్యాంకన కేంద్ర అధికారి చంద్రకళ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట్టలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి నీ వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి దండలు వేసి పూలను చల్లి కొబ్బరికాయలు కొట్టరూ అధ్యక్షులు లింగంపల్లి మహేందర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు దేశ ఉప ప్రధానిగా 30 సంవత్సరాలు పని చేశారాని, వివిధ



శాఖలకు మంత్రిగా పని చేశాడని గుర్తుచేస్తూ ఆయన 118 జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన కన్న కలలను నిజం చేయడంలో ప్రతి యువత ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు మంకాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మంకాల రాజు, విగ్రహ దాత గందమల్ల కనకయ్య, మాజీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,గ్రామ ఉపసర్పంచ్ విక్రమ్, వార్డు మెంబర్లు నాగినిశ్రీహరి ,పుర్ర రాజు,చేర్యాల మల్లేశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం సభ్యులు వివిధ పార్టీ కార్యకర్తలు, వివిధ కుల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజున పేదలకు అన్నదానం,పండ్లు పంపిణీ

**మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం**

**వలిగొండ /అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని టేకుల సోమారం గ్రామంలోని సాధన మానసిక వికలాంగ కేంద్రంలో రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పైల్ల మల్లారెడ్డి సురేఖ దంపతుల కుమారుడైన పైళ్ళ ప్రశాంత్ రెడ్డి- ఊర్మిళ పుత్రుడు పైల్ల వేదాన్ష్ రెడ్డి మొదటి జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం,పండ్లు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ళ మల్లారెడ్డి మాట్లాడుతూ, మానసిక వికలాంగులు ,అనాధ పిల్లలు ,వృద్దు



లకు సేవ చేయడం ఎంతో పుణ్యం అన్నారు. మనం జరుపుకునే జన్మదిన కార్యక్రమాలు, పెళ్లిరోజులు ఇలాంటివి వీరి మధ్యన జరుపుకుంటే ఎంతో సంతోషంగా ఉంటుందని, వీరికి ప్రత్యక్షంగా సేవ చేసినట్టు అవుతుందని అన్నారు. అన్నదానం మహా గొప్పదానం, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం,నా అంటూ ఎవరు లేనటువంటి వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుంది. వేడుకల సందర్భంగా వృధా ఖర్చుల కన్నా పేదలకు అన్నదానంతోనే ఆత్మసంతృప్తి చెందుతుందని అన్నారు. వేడుకల సందర్భంగా వృధా ఖర్చులు చేసే దానికన్నా పేదలకు అభాగ్యులకు అన్నదానాలు , ఆర్థిక సహాయం చేయడం సంతృప్తిని కలిగిస్తుందని ఆయన అన్నారు .ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ పైళ్ళ వేదాన్ష్ రెడ్డి పుట్టినరోజు మా సాధన మానసిక వికలాంగుల కేంద్రం లో జరుపుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# ఘనంగా ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల కేంద్రంలోని చౌరస్తాలో రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర యాదగిరి,



నెమరుగమ్ముల జై వీర్ రావు, మార్కెట్ డైరెక్టర్లు మహ్మద్ ఆఫీస్, రాపాక సోమేష్, అంగోతు రాములు నాయక్, మండల సేవాదళ్ అధ్యక్షులు దండవుల యాదగిరి, గ్రామ సర్పంచులు గూగులోతు ప్రేమ్ ప్రసాద్, రామోజీ, భాషమల్ల స్వాతి భాస్కర్ , గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న, సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకులు తండు యాకన్నా, శేఖర్ రెడ్డి, సురేష్, కేతిరెడ్డి సతీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు గిలకత్తుల రాము గౌడ్, చింతకాయల సుధాకర్, ఎల్సోజు నవీన్, ఎనుగుల వెంకన్న, వార్డు సభ్యులు ఉపేందర్, రసీదు, వెంకన్న, భూక్య వెంకన్న, దుబ్బాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం భావితరాల వారికి ఆదర్శం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**భారత దేశ గొప్ప నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**షాద్ నగర్,అక్షిత ప్రతినిధి:**

భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి పునస్కరించుకొని షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ ముందు వున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా షాద్నగర్ ఎమ్మెల్యే విర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధాన మంత్రి 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్సరాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక, రక్షణ వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత, గొప్ప పరిపాలనాదృక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రైటర్ అయితే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్ అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కుల కోసం పోరాటంచేసి హక్కులను తీసుకవస్తె వాటిని అమలు అయ్యే విధంగా పార్లమెంట్లో మంత్రిగా ఉండి, ఆ చట్టం అమలు చేసిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి దక్కుతుంది అని అన్నారు. దేశానికి సుధీర్గ కాలం సేవలు అందించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ,రాజకీయ నిర్మాణంలో భాగంగా రిజర్వేషన్ ప్రక్రియ లో ప్రధాన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆర్థికంగా మన దేశం ముందుకు వెళ్ళాడానికి దేశ పరిపాలన రంగంల్లో ఎన్నో సేవలు చేశారు అని తెలిపారు,

చైనా, పాకిసస్తాన్ యుద్ధం లో రక్షణ శాఖ మంత్రి గా కీలక



పాత్ర పోషించారు అని అన్నారు , భారత దేశ ప్రముఖులలో అత్యున్నత స్థాయిలో మొదటి వరుసలో నిలుస్తారు జగ్జీవన్ రామ్ అని అన్నారు

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ..

భారత మాజీ ఉపప్రదానిగా, ఈ దేశంలో 40 ఏండ్ల సుదీర్ఘ పార్ల మెంటరియన్ బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు ఈ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి భారత్ పాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి దేశానికి విజయం సాధించిన గొప్ప దేశ భక్తుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.

ఆహార కోరత సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా వున్నప్పుడు ఫుడ్ ఇండియా కార్పొరేషన్ స్థాపించి దేశ ప్రజలకు ఆహారభద్రత కల్పించిన మహనీయుడు ,దళితులలో అత్యున్నత స్థానాలను అధిరోహించిన గొప్ప నేత బాబు జగజీవన్ రామ్ అని మాజీ ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, కృష్ణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి,జకారం చంద్ర శేఖర్, దామోదర్ రెడ్డి, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, జేఏసీ నేత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ణకర్, నేతలు పురుషోత్తం రెడ్డి, కొమ్ము కృష్ణ, కౌన్సిలర్స్ పెంటయ్య, దిలీప్ కుమార్,ముబరక్ , మల్లేష్ గౌడ్, సీతారాం, టీడీపీ నేత గంధం ఆనంద్, భాస్కర్ రెడ్డి, సర్పంచులు ఎంసి రాజు, నాగిల్ల వెంకటేష్, శివకుమార్ యాదవ్,జేఏసీ నేతలు ఎం జనార్ధన్, నర్సింహులు, దళిత ఉద్యగ సంఘాల నేతలు ఎర్ర నర్సింహులు, భేరి లింగం,

టి ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపగా జంగయ్య, చినొల్ల అనంతయ్య, గొర్ల రాము,ఎర్ర నర్సింహులు, ఎర్ర లక్మ య్య, బుచ్చన్న, అర్జున్ కుమార్,జంగయ్య, శివ రాములు, పెద్దముల్ ఎంఆర్పో భేరి వెంకటేష్ ప్రసాద్, రిటైర్ తహశీల్దార్ జగదీశ్వర్, నేతలు టీజీ శ్రీనివాస్, , మేకల వెంకటేష్, దొడ్డి రవి, సిందం విటలయ్య, రాములు, శ్రీను నాయక్, అంజయ్య, అనంతయ్య, క్రాంతి కుమార్, శివ రాములు మంగలి బాలరాజు, రమేష్, దుస్కల్ రాజు,శివారెడ్డి సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, అక్షిత బ్యూరో:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా, వివిధ పదవులలో పని చేసి డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించారని, అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రజలను సంఘటిత పరుస్తూ పోరాడారని తెలిపారు. కేంద్ర వ్యవసాయ, కార్మిక, ఆహారం, ఉపాధి పునరావాసం, రవాణా తంతి తపాలా, రైల్వే, రక్షణ శాఖల క్యాబినెట్ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. 100 సంవత్సరాల తరువాత పరిస్థితులను ముందే గ్రహించి రచించిన పుస్తకాలతో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, వర్ణ వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేశారని




తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించారని, రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక సమానత్వం ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని తెలిపారు. మహనీయులు ఆచరించిన సన్మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని, భావితరాలకు మహానుభావుల జీవిత చరిత్రలు తెలిసేలా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం..

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో/అక్షిత న్యూస్:**

మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం బాబు జగ్జీవన్ రాం చౌరస్తా, ప్రిన్స్ కార్నర్, రైతు బజారు ఎదురుగా, భువనగిరి పట్టణ ములో ని డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో భువనగిరి ఏమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లడుతూ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు అనిర్వచనీయం అన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఏప్రిల్ నెల అంటే మహనీయుల మాసం అని,ప్రతి సంవత్సరం బాబు జగజ్జీవన్ రామ్, జ్యోతి భాపూలే, అంబేద్కర్ వంటి మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపుకుంటామన్నారు. దళితులకు సమాన అవకాశాలు కల్పించిన ఘనత బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేశారని, సంఘసంస్కర్తగా, స్వాతంత్ర సమరయోధుడిగా, గొప్ప పరిపాలన దక్షుడిగా భిన్న వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. దేశానికి మూడు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా సేవలు అందించిన గొప్ప మేధావి అని, నేటి తరానికి ఆదర్శనీయులని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో




స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు

రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లడుతూ 1971 యుద్ద సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సాహితీ, మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి,వైస్ చైర్మన్ మంజుల, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, షెడ్యూల్డ్ కులముల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, వివిధ ఎస్సీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భద్రత, దేశహితం, భరతమాత సేవ కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

జాతీయ భద్రత, దేశ హితం, భరతమాత సేవ కోసం దేశంలో పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. ఏప్రిల్ 6 న 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు ముందస్తు వేడుకల్లో భాగంగా ఆదివారం రోజున బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అలుగునూర్ శ్రీ వెంకటేశ్వర కాలనీలోని తన స్వగృహంపై పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ నేతృత్వంలో స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ఆవిర్భవించిందన్నారు. వరల్డ్ లార్జెస్ట్ పార్టీ గా బిజెపి అవతరించడానికి ప్రధాన కారణం పార్టీ సిద్ధాంతమేనన్నారు. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదమే బీజేపీ ని తిరుగులేని శక్తిగా మార్చిందన్నారు. ఇద్దరు ఎంపీలతో



ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు దేశాన్ని ఏలే స్థితికి వచ్చి, వరుసగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు బిజెపి పట్ల దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని విశ్వసాన్ని వమ్ము చేయకుండా ముందు కొనసాగుతుందన్నారు. బిజెపి బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ శ్రేణుల శ్రమ కూడా మరువలేనిదన్నారు. ముఖ్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జాతీయ భద్రతకు, దేశ అభివృద్ధి కోసం పెద్ద పీట వేసి ముందు కొనసాగుతుందన్నారు. ప్రధానంగా దేశ సమస్యలను గుర్తించడం భవిష్యత్ లో వాటి తీవ్రతను తగ్గించే ప్రయత్నాలు చేస్తుందన్నారు.

ప్రపంచంలోని అనేక దేశాలు పరస్పర యుద్ధాలతో విచ్ఛిన్నమవుతున్నాయని, భారతదేశం మాత్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ విశ్వ గురువు దిశలో ముందుకు దూసుకుపోతుందన్నారు. మేకిన్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భరభారత్ బలోపేతమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రధానంగామోడీ 2014లో వచ్చాక దేశంలో ప్రతీ రంగంలోనూ శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికా బద్దంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. దేశానికి , రాష్ట్రాలకుబిజెపి ప్రభుత్వాలే శ్రీరామరక్ష అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.



స్వాతంత్రం, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన

## మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు

**వరంగల్, అక్షిత బ్యూరో:** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి వరంగల్ జిల్లా దేశాయిపేటలో వారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన బీజేపీ శ్రేణులు. ఈ సందర్భంగ మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ జన్ను సుబ్రహ్మణ్యం, మాదాసు రాజు, జిల్లా నాయకులు,రంజిత్ కుమార్, గోకే వెంకటేష్,రఘునారెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 1000 కోట్ల నిధులు కేటాయించండి

తెలంగాణ ప్రభుత్వానికి బ్రాహ్మణ సంఘాల విజ్ఞప్తి.

**భద్రాచలం(అక్షిత ప్రతినిధి):**

బ్రాహ్మణ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారు అధిక సంఖ్యలో ఉన్నారని, వీరి సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలతో బ్రాహ్మణ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని బ్రాహ్మణ్ ఇంటర్నేషనల్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు సుదర్శన్ ప్రసాద్ తివారి, గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావరఝుల. రవికుమార్, బ్రాహ్మణ ప్రముఖులు ఓరుగంటి. సురేష్ కుమార్ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గారి ద్వారా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలుప్రారంభించాల ని మంత్రి శ్రీధర్ బాబునువీరుకోరారు. ఆదివారం భద్రాచలం తెలంగాణ టూరిజం గెస్ట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో బ్రాహ్మణ ప్రముఖులు మాట్లాడుతూ, బ్రాహ్మణ సమాజంలో తక్కువ ఆదాయంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పురోహితులు, అర్చకులు, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఉపాధ్యాయులుగా, బోధనేతర సిబ్బందిగా పనిచేస్తున్న వారు, మరియు వంట బ్రాహ్మణులు మొదల గువృత్తులలో అతి తక్కువ వేతనంతో కుటుంబ పోషణ చేసుకుంటున్నవారు బ్రాహ్మణ సమాజంలో అధిక సంఖ్యలో ఉన్నారని, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు బ్రాహ్మణులకు కూడా వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి అన్ని జిల్లాల నుండి డైరెక్టర్లను ఎంపిక చేయాలని, అలాగే ప్రభుత్వ నామినేటెడ్ పదవుల పంపిణీలో బ్రాహ్మణులకు తగు ప్రాధాన్యం కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.

## ఆర్మూర్‌లో హెచ్‌పీవీ వ్యాక్సిన్ పోస్టర్ ఆవిష్కరణ

మహిళల ఆరోగ్యంపై అవగాహనకు ముందడుగు

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని 30వ వార్డులో మహిళల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 30వ వార్డ్ కౌన్సిలర్ గుంజలా పృథ్వీరాజ్ చేతుల మీదుగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని అల్లు అర్జున్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సజ్జ సాయి ఆధ్వర్యంలో




నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుంజలా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ప్రస్తుతం కలుషిత వాతావరణం మరియు ఆహారపు అలవాట్ల వల్ల మహిళలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని, ముఖ్యంగా 9 సంవత్సరాలు నిండిన బాలికలు మరియు మహిళలు ఈ వ్యాక్సిన్ తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపు ద్వారా ఈ వ్యాధిని తరిమికొట్టవచ్చని తెలిపారు.

ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన అల్లు అర్జున్ అభిమానులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు అసోసియేషన్ సభ్యులకు, ముఖ్యంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ సజ్జ సాయి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.పి. శివరాజ్ (ఫిజియోథెరపిస్ట్, అపోలో హాస్పిటల్), శ్రీకాంత్, రఘు, రాజ్, రోహిత్ తదితరులు మరియు అల్లు అర్జున్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆకునూరులో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి పురస్కరించుకొని, ఆదివారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో బిజెఆర్ యూత్ ఆధ్వర్యంలో బిజెఆర్ జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కొమ్ము రవి హాజరై బిజెఆర్ సభ్యులతో కలిసి బిజెఆర్ ఫోటోకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా వేడుకలను నిర్వహించినారు. ఈ




సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. బిజెఆర్ స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు గా వివిధ పదవులను నిర్వహించిన గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. అనంతరం గ్రామ సర్పంచి ఆదేశాల మేరకు, బీజేఆర్ యూత్ సభ్యులు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, యూత్ సభ్యులు, కుల పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

విగ్రహ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే నాయిని

**కాజీపేట్, అక్షిత న్యూస్:**


దేశ మాజీ ఉప ప్రధాని, భారత స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు.

మొదటగా హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయిని పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణాన్ని తన సొంత ఖర్చులతో చేపడతానని తెలిపారు.

అనంతరం అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి హాజరయ్యారు.

కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

హనుమకొండలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆయన గొప్పతనాన్ని గుర్తు చేసే



అవకాశం లభిస్తుందని,ఈ విగ్రహ నిర్మాణాన్ని వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని పూర్తి చేస్తానని తెలిపారు.

మన సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగడం అవసరం. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులా?

కేసులకి భయపడే వారు కాదు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు మారబోయిన రవి యాదవ్ పై స్థానిక ఎమ్మెల్యే గాంధీ చేసిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఈ సందర్భంగా మియాపూర్ సీఐ ఇచ్చిన సమన్ల మేరకు రవియాదవ్ పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. అనంతరం బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం లీగల్ నోటీసు జారీ చేయబడింది. ఈ విషయంపై మీడియాతో మాట్లాడిన రవి యాదవ్ "పార్టీ మార్పును ప్రశ్నిచడం, తవ్విన రోడ్లు మరమ్మత్తులు చేయకుండా వదలడం పై ప్రశ్నిస్తే నేరమా దానికే కేసులు పెడుతారా?

ప్రజల సౌకర్యాల గురించి మాట్లాడొద్దా

ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెడతారా..?

ఒక్క కేసు పెడితే భయపడతామనుకుంటున్నారా.

మేము భయపడే వాళ్లం కాదు ప్రశ్నించే గొంతులమని ఎన్నీ కేసులు పెట్టినా ప్రజల సమస్యలపై మా పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు. అలాగే ఆయన తీవ్రంగా విమర్శిస్తూ "ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, వాటిని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం కాంగ్రెస్ నాయకుల పని అయింది. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని అన్నారు. ఈ సందర్భంగా రవి యాదవ్‌కి మద్దతుగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

ఈ కార్యక్రమంలో వాలా హరీష్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, గోపురాజు శ్రీనివాస్, నిమ్మల రామక్రిష్ణ గౌడ్, రోజా, రవీందర్ యాదవ్, విజయ్ రెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, ఆర్. కార్తికేయ, శ్రీకాంత్, అనిల్ రెడ్డి, కె.ఎన్. రాములు, జాకిర్, మల్లేశ్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు

- జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:**

విద్యారంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ఆదివారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం స్థాపన కోసం ప్రతిపాదించిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు.

ఈ క్రమంలో జిల్లాలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా





స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, విద్యాలయం ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమాజ సవరణ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రం నం.62 ను సందర్శించి బూత్ స్థాయి అధికారితో పనుల నిర్వహణపై సమీక్షించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని, నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారం 6, 7, 8 ల ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా తయారీలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తరపున నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు.

అనంతరం రహదారులు భవనాల శాఖ అతిథి గృహాన్ని సందర్శించి ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ ఎస్ ఐ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రిలో లేకపోవడంతో తగు చర్యల నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మండల తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## మూగజీవాన్ని కాపాడిన వార్డు కౌన్సిలర్ బైరిశెట్టి రవి

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:**

ఆదివారం బాలాజీనగర్‌లో జరిగిన ఘటనలో బావిలో ప్రమాదవశాత్తు పడిపోయిన మేకను 24వ వార్డు కౌన్సిలర్ బైరిశెట్టి రవి సాహసంతో కాపాడారు. ఓ ఇంటి వద్ద ఉన్న బావిలో మేక పడిపోయిందని సమాచారం అందుకున్న వెంటనే ఆయన అక్కడికి చేరుకుని, ప్రాణాలకు తెగించి బావిలోకి దిగారు. ఎంతో కష్టపడి మేకను సురక్షితంగా బయటకు తీశారు. తన ప్రాణాలను లెక్క చేయకుండా మూగజీవాన్ని రక్షించిన రవిని స్థానిక ప్రజలు అభినందించారు.





## డాక్టర్ బాబు జగజీవన్ రామ్‌కి ప్రభుత్వం భారతరత్న ఇచ్చి సత్కరించాలి

- సర్పంచ్ కృష్ణ దొర

**భద్రాచలం( అక్షిత ప్రతినిధి):** స్థానిక కుర్రాజులగుట్ట బేడ బుడగ జంగం కాలనీ బాబు జగజీవన్ రామ్ ప్రాంగణంలో షెడ్యూల్ కులాల జేఏసీ ఆధ్వర్యంలో 119 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ముందుగా షెడ్యూల్ కులాల జేఏసీ నాయకులు సీనియర్ అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూణెం కృష్ణదొర, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్, కవి గాయకులు జేఏసీ నాయకులు గడ్డం సుధాకర్, అర్థ వెంకటేశ్వరరావు, వార్డు నెంబర్ కారం దుర్గారావు, న్యాయవాది చల్ల శివ కృష్ణ, ప్రముఖ హేతువాది డాక్టర్ భానుప్రసాద్, షెడ్యూల్ కులాల జేఏసీ అల్లాడి పౌల్ రాజ్, అలవాల రాజా పెరియార్, లో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి చిన్నపిల్లలకు బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అలవాల రాజా పెరియార్ అధ్యక్షత వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూణెం కృష్ణ దొర, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్, షెడ్యూల్ కులాల జేఏసీ నిర్వాహకులు ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ, ప్రముఖ ప్రతివాది డాక్టర్ భాను ప్రసాద్ లు మాట్లాడుతూ....

విద్యార్థి దశ నుండే కుల వివక్షకు వ్యతిరేకంగా ధైర్యంగా స్వరం ఎత్తి, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన మహానేత బాబూ జగ్జీవన్ రామ్ గారి స్ఫూర్తి నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని,

స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, స్వాతంత్ర్యం అనంతరం దేశానికి ఉపప్రధానిగా సేవలందిస్తూ ఆధునిక భారత నిర్మాణంలో తనదైన ముద్ర వేసిన ఈ మహనీయుడు సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తి ప్రసాదిస్తూ ముందుకు నడిపిస్తున్నాయని కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఈ మహానుభావునికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించాలని వారు అన్నారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగం ప్రజలకు గ్రామ పెద్దలకు అతి త్వరలో పిపి కబురు అందిస్తామని కల్పించే విధంగా చొరవ చూపుదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల జేఏసీ నాయకులు కవి గాయకులు గడ్డం సుధాకర్, అలవాల రాజా పెరియార్, ఏవి రావు, అల్లాడి పౌల్ రాజ్, న్యాయవాది చల్ల శివకృష్ణ, వార్డ్ నెంబర్ కారం దుర్గారావు, బేడ బుడగ జంగం యూత్ నాయకులు వీరేశలింగం, భాస్కర్, ముత్యాలు, నరసింహ, సమ్మయ్య, వీరస్వామి, రమేష్, చిరంజీవి, మరియు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

-కులరహిత సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, అక్షర ప్రతినిధి:** దుబ్బాక పట్టణంలో సామాజిక న్యాయ సాధనకు అపారమైన కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,



ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. కులరహిత సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ సందర్భంగా దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్మూర్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మల్లారెడ్డి చెరువు వద్ద ఉన్న విగ్రహానికి ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, బీహార్ రాష్ట్రానికి చెందిన వెనుకబడిన వర్గాల నుంచి ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించారని తెలిపారు. భారత పార్లమెంటులో సుమారు 40 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పలు కీలక మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఆయన స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వర్గా లందరూ ఏకమై రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, నూకల శేఖర్, అర్గుల్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు జగ్జీవన్ రామ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:** దేశ రాజకీయ చరిత్రలో ధ్రువతార, అణగారిన వర్గాల ఆశాదీపం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం జగ్జీవన్ రాం 119వ జయంతి



సందర్భంగా మిర్యాలగూడ పట్టణం వై జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పీసీసీ డిలీగెట్ చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ శంకర్ నాయక్ మాట్లాడుతూ మహనీయుని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. బీహార్‌లోని ఒక పేద కుటుంబంలో జన్మించిన బాబు అంటరానితనం నిర్మూలనకు, దళితుల వెనుకబడిన, తరగతుల సాధి కారతకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయ మన్నారు. మహనీయుని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు పోవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బాబుజీ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమిత నాయకుడు కాదు, ఆయన ఒక సామాజిక విప్లవకారుడు సుమారు 32 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేసి, దేశ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టారన్నారు. ఆయన కూతురు మీరాకుమారిని కాంగ్రెస్ పార్టీ లోక్సభ స్పీకర్గా నియమించిందని తెలిపారు. మీరాకుమారి లోక్ సభ స్పీకర్ గా ఉన్న సమయంలోనే పార్లమెంటులో తెలంగాణ బిల్లు పాస్ అయిందని ఆ బిల్లుతోనే ఈరోజు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు.

ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, ఉబ్బపల్లి కాశయ్య, మొండికత్తి లింగయ్య, రెమిడాల పరశురాములు, దైద సురేష్, ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి జెండా ఎగురవేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ఏప్రిల్ 6 న 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పార్టీ పీలుపు మేరకు ముందస్తు వేడుకల్లో భాగంగా ఆదివారం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తీగలగుట్టపల్లిలోని తన స్వగృహంపై పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కొలగని శ్రీనివాస్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ నేతృత్వంలో స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు వరల్డ్ లోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ఆవిర్భవించిందన్నారు. బిజెపి సిద్ధాంతం ,నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదమే బీజేపీ నీ తిరుగులేని శక్తిగా మార్చిందన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు దేశాన్ని ఏలే స్థితికి వచ్చి, వరుసగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు బిజెపి పట్ల దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని విశ్వసాన్ని వమ్ము చేయకుండా ముందు కొనసాగుతుందన్నారు. . ముఖ్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జాతీయ భద్రతకు, దేశ అభివృద్ధి కోసం పెద్ద పీట వేసి ముందుకుకొనసాగుతుందన్నారు. ప్రధానంగా మోడీ 2014లో వచ్చాక దేశంలో ప్రతీ రంగంలోనూ శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు.



## పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా చింతల రవి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన పట్టణ ముదిరాజ్ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో పట్టణ



కమిటీ అధ్యక్షులుగా చింతల రవి, ఉపాధ్యక్షులుగా పుల్లన్నగారి రాజు, ప్రధాన కార్యదర్శి బత్యపు లింగమూర్తి, కోశాధికారి కాటమైన సతయ్య మరియు కమిటీ సభ్యులు పిట్టల ప్రశాంత్, శింగారపు శ్రీనివాస్, యాట రమేష్, చింతల కిష్టయ్య, పాక బాలయ్య, బుడిగ భాస్కర్, పాక కనకయ్య, తదితరులను ఎన్నుకోవడం జరిగింది.



## సామాజిక న్యాయానికి మార్గదర్శి డా.బాబూ జగ్జీవన్ రామ్

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్, అక్షిత బ్యూరో:** సామాజిక అసమానతలు, అణచి వేతలు, అన్యాయాలపై నిరంతరం పోరాడిన మహానేత డా. బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. డా.బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతిని వరం గల్‌లోని ఎల్బీ కాలేజీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభించి జాతీయ గీతంతో ముగించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కుల వివక్ష నిర్మూలనకు, సామాజిక న్యాయం సాధనకు డా. బాబూ జగ్జీవన్ రామ్ చేసిన కృషి దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన జీవితాంతం చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి మనిషికి సమాన గౌరవం కలగాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ప్రాసంగికమని అన్నారు.

విద్య, ఉపాధిలో సమాన అవకాశాలు కల్పించడం, రాజ్యాంగ విలువలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో అమలు చేస్తున్న "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా అభివృద్ధికి అధికా రులు కృషి చేస్తున్నారని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు



కావాలని కోరారు. వరంగల్ పౌరుషాల గడ్డగా నిలిచిందని, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరనారులు నడయాడిన ఈ నేలలో ప్రతి ఒక్కరిలో అదే చైతన్యం ఉందని పేర్కొన్నారు. సమానత్వ భావనతో జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బిర్రు మహేందర్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తరాల సందీప్,మాల మహానాడు వైస్ సెక్రటరీ మన్నె బాపురావు, మిద్ద ఎల్లయ్య. ఎమ్మార్పీఎస్ నాయకులు కందకట్ల విజయ్, మహంకాళి యాదగిరి,మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి (రెవెన్యూ), గణేష్ (లోకల్ బాడీస్), డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సుమ, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## చారిత్రక ధృవతార బాబుజగ్జీవన్ రాం

**- బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

భారత రాజకీయ చరిత్రలో ధ్రువతార, అణగారిన వర్గాల ఆశాదీపం మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రాం 119వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణం ఆయన విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ వేసి ఆదివారం నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లా డుతూ పవిత్ర రోజు మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. బాబుజీ వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి, గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో దూకారు. అంటరానితనం నిర్మూలన, దళితుల, వెనుకబడిన తరగతుల సాధికారతకు చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. బాబుజీ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమిత నాయకుడు కాదు, ఒక సామాజిక విప్లవకారుడన్నారు.

సుమారు 32 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేసి, అత్యధిక కాలం క్యాబినెట్ మంత్రిగా రికార్డు ఆయన సొంతమని అన్నారు. రక్షణ మంత్రిగా 1971 భారత్-పాక్ యుద్ధంలో దేశానికి అఖండ విజయాన్ని అందించడంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు.

దేశం ఆహార సంక్షోభంలో ఉన్నప్పుడు వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవం ద్వారా దేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా నడిపించారన్నారు.

నేడు అనుభవిస్తున్న సామాజిక న్యాయం వెనుక బాబుజీ వంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## యాదవులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి

- నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి ఇవ్వాలని వక్తల డిమాండ్
- ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి
- ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మల్లి బాబు యాదవ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులపై చిన్నచూపు చూస్తున్నాయని యాదవుల జనాభా 18% ఉన్నప్పటికీ జనాభాకు తగ్గట్లుగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం లేదని అందుకే రాజకీయాలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు సంఘటిత శక్తిగా ఉంటే రాబోయే రోజులలో యాదవులకే రాజ్యాధికారం సిద్ధిస్తుందని సన్మాన గ్రహీత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పేర్కొన్నారు.ఆదివారం నాడు ఖమ్మం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో కులవృత్తి వ్యవసాయంతోపాటు విద్యకు ప్రాధాన్యత నివ్వాలని చదువుకున్న వాళ్ళకే రాజకీయ పరిజ్ఞానం ఉంటుందని విద్యాపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ ఆర్థిక సహాయం చేస్తానని అన్ని వర్గాల రాజకీయాలు అయిపోయాయని రాబోయే తరం రాబోయే రాజకీయ భవిష్యత్తు యాదవులయిదేననిఏ అవకాశం వచ్చినా ఏ సమస్య వచ్చినా ఐక్యంగా ఉండే సాదించాలని పిలుపునిచ్చారు.

వక్తలు మల్లి బాబు యాదవ్ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ యువజనజిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం గంగదేవుల లోకేష్ యాదవ్ వాగదాని పుల్లారావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించాలని రాజకీయాలకు కొట్లాటలకు ఉద్యమాలకు ప్రాణాలు పోగొట్టు కోవడానికి యాదవుల ను అగ్రకులాలు వాడుకుంటున్నాయని మనమందరం ఐక్యంగా ఉంటే రాజకీయ పదవులు మనకే వస్తాయని పేర్కొన్నారు.మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని ప్రమాదవ శాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, ఖమ్మం గొర్రెల మార్కెట్ యార్డు కొరకు నిధులు మంజూరు చేయాలని కోకాపేట లోని యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించాలని తదితర వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిలర్లు లోడిగ వెంకన్న దుబాకుల వెంకటేశ్వర్లు చంద్రకాని రమణ తెల్లబోయిన వెంకటరమణ మేకల మల్లిఖార్జున రావు దుబాకుల శ్రీనివాస్ చేతుల నాగేశ్వరావు మొరిమేకల కోటయ్య కంబాల ముసలయ్య ఎడ్ల వేణు వేల్పుల కుమార్ అడ్డగోడా ఐలయ్య మంద నాగేశ్వరావు పుట్ట ఉపేందర్ దేగల ఉపేందర్ అల్లిక అంజయ్య బుక్కా కృష్ణవేణి ఎనిక రుక్మిణి కనక బండి విజయలక్ష్మి యరగొర్ల హనుమంతరావు చంద్ర కాని గురుకృష్ణ వెన్నపూసల సీతారాములు మొగిలి అప్పారావు బోళ్ల గంగారావు కుటుంబరావు దొంతబోయిన వెంకటేశ్వర్లు వెన్నవెల్లి వీరయ్య దూళిపాల రాంబాబు మారుతి ఎట్టయ్య మల్లెబోయిన శ్రీనివాస్ బోయిన కుమారి ఏనుగు మహేష్ మాలాది శిరీష సర్పంచులు ఉపసర్పంచ్ లు కౌన్సిలర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## జగ్జీవన్ రామ్‌కి నివాళులర్పించిన కొరిపల్లి శ్రీనివాస్

**ఖమ్మం /అక్షిత బ్యూరో:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లో గల స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా డీసీపీ బొజ్జ రామానుజన్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని నివాళులర్పిచ్చి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దళిత బహుజనుల బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన మహా వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వారు భారత దేశ ఉప ప్రధానిగా న్యాయ శాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు సుదీర్ఘ కాలం రాజకీయాల్లో పదవులును అవరోధించిన మహానుభావుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ని వారి యొక్క సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారి యొక్క ఆశయాలను దళిత బహుజన వర్గాలు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షు పడిశాల వెంకన్న టీఎంహెచ్డీ నగర అధ్యక్ష కార్యదర్శులు కుక్కల రామకృష్ణ ఆర్కే పైడిముక్కల విజయ్ జంగం నగేష్ కుమార్ కాంపాటి ఉపేందర్ కాంపాటి సాయి కొండపల్లి మధు కురసం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ జడ్జిగా ఎంపికైన కలువల సుకన్యకు ఘన సన్మానం

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** ఇటీవల విడుదలైన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాల్లో ప్రతిభ చాటుకొని జడ్జిగా ఎంపికైన కలువల సుకన్యకు 13వ వార్డు రాంనగర్ ప్రజలు ఘన సన్మానం నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని ఆమె నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ జక్కినబోయిన మంజుల కుమార్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని సుకన్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా




కౌన్సిలర్ మంజుల కుమార్ మాట్లాడుతూ, సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన సుకన్య తన కృషి, పట్టుదలతో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం రాంనగర్ ప్రాంతానికి మాత్రమే కాకుండా మంచిర్యాల జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. ఆమె సాధించిన ఈ విజయం యువతకు, ముఖ్యంగా విద్యార్థిను లకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.అనంతరం సుకన్యతో పాటు ఆమె తల్లిదండ్రులను కూడా నాయకులు ప్రత్యేకంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మాజీ సర్పంచ్ జాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆసాల రాజన్న, ప్రభాకర్, కంది మహేందర్, పినుమల్ల శివప్రసాద్, మహిళా నాయకురాళ్లు మిట్టపల్లి మరియమ్మ, రాచర్ల రోజా, కలువల లక్ష్మీ, కలువల పద్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ ప్రతీక బాబు జగ్జీవన్ రామ్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దళితుల ఆత్మ గౌరవ ప్రతీక అని తెలంగాణ జన సమితి ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి అన్నారు.జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. అనంతరం గోపి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే కేంద్ర క్యాబినెట్ మంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసి దళిత సంక్షేమానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.అదే స్ఫూర్తితో తెలంగాణ జన సమితి సామాజిక తెలంగాణకై పోరాడుతుశీదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ షేక్ ఫరీద్,నాయకులు, చంద్ర,వీరేశలింగం తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక విప్లవకారుడు బాబు జగ్జీవన్ రామ్

**- ములకలపల్లి రాములు**

**మునగాల, అక్షిత న్యూస్:** మునగాల ( కొక్కిరేణి) మాజీ ఉప ప్రధాని సామాజిక వేత్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని మునగాల మాజీ ఎంపీపీ జడ్పిటిసి ములకలపల్లి రాములు అన్నారు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి సందర్భంగా ఆదివారం కొక్కిరేణి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తన చిన్నతనంలో



అంటరానితనాన్ని గురై వివక్ష పైన తన చదువుతున్న పాఠశాలనే పోరాటం ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు కలకత్తా యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసుకొని ఆయన గాంధీ ప్రభావంతో ప్రత్యక్ష స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నాడు సుదీర్ఘ కాలం పాటు ప్రజా ప్రతినిధిగా కేంద్ర మంత్రిగా కార్మిక వ్యవసాయ రవాణా రక్షణ మంత్రిత్వ శాఖలో పనిచేసే పదవికి వన్నెతెచ్చిన మహానుభావుడని ఆయన కొనియాడారు ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శం అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన గుర్తు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు నందిగామ రాములు నందిగామ చిన్న రాములు గల్లా సుధాకర్ ఇంటూరు హుస్సేన్ గ్రామ అంబేద్కర్ యూత్ నాయకులు ములకలపల్లి కార్తీక్ మిట్ట కడుపుల రాజకుమార్ ములకలపల్లి వసంత్ ఉదయ్ కుమార్ వట్టేపు నాగార్జున శ్రీనాథ్ అంబేద్కర్ ములకలపల్లి నాగరాజు వట్టేపు చిన్న సైదులు వట్టేపు చిన్న కోటయ్య మిట్ట గడుపుల సైదులు రాంపంగి లక్ష్మయ్య మంద శ్రీరాములు మంద గోవిందు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం పర్యటనకు పటిష్ట భద్రత

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి బాసర పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ముఖ్యమంత్రి భద్రతా విభాగం అధికారులతో కలిసి ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేపటి ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సంబంధిత ప్రదేశాల్లో భద్రతా అధికారులకు వివరించారు.

అనంతరం ఆలయ ఈవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి, అధికారులకు వారి బాధ్యతలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

భద్రతా విభాగం అధికారులు మాట్లాడుతూ, ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను కచ్చితంగా నిర్వర్తించాలని, పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# మృత్యుంజయుడు క్రీస్తు

### క్రీస్తు మార్గం అనుసరణీయం

### రెవ. కొమ్ము హోసన్న

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి:**

సర్వ మానవాళి పాప క్షమాపణార్థం క్రీస్తు సిలువపై మృతి చెంది మృత్యుంజయుడయ్యా డని సంఘ కాపరి రెవ. కొమ్ము హోసన్న అన్నారు. ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి, వేములపల్లిలో సందేశం అందించారు. తొలుత ప్రాతఃకాలంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘ ఉపాధ్యక్షులు పుట్టల జోసెఫ్ డేనియల్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘ కాపరి రెవ. కొమ్ము హోసన్న క్రీస్తు పునరుద్ధాన మహిమను విశదీకరిస్తూ ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ,

“క్రీస్తు పునరుద్ధానం అనేది కేవలం ఒక అద్భుతం మాత్రమే కాదు, అది మానవాళికి ఆశ, విమోచన, నిత్యజీవానికి నిదర్శనం. యేసు క్రీస్తు లోక పాపముల నిమిత్తం సిలువపై మరణించి, మూడవ దినమున మృత్యుంజయుడై లేచినట్లు, మన జీవితాలలోని ప్రతి నిరాశపై కూడా దేవుడు విజయం ప్రసాదిస్తాడు. అందుకే ప్రతి విశ్వాసి క్రీస్తు బోధనలను అనుసరించి ప్రేమ, క్షమ, నీతి మార్గంలో నడవాలి” అని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్, సంఘ సభ్యులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వాసులు క్రీస్తు మార్గంలో నడుస్తూ దేవుని మహిమ పరచాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా సంఘ పెద్దలు చెట్టుపల్లి సామ్యూల్ జాన్సన్, కార్యదర్శి పుట్టల ఇమ్మానుయేల్, కోశాధికారి పుట్టల నతానియల్, ఉప కోశాధికారి దైద వెంకటరత్నం, మాలి కాంంతరెడ్డి తదితరులు తమ శుభాకాంక్షలను తెలిపారు.

ఈ ఆరాధనలో దైద సాల్మన్ రాజ్, దైద పరమనాస్,



మాతంగి దానియల్, పాస్టర్ నెహెమ్యా, స్త్రీల సమాజ అధ్యక్షురాలు శ్రీమతి పుట్టల వజ్రమ్మ సామ్యూల్, యూత్ డైరెక్టర్ మాతంగి అశోక్ కుమార్, సండే స్కూల్ సూపరింటెండెంట్ బచ్చలకూరి కోటేష్ ఫ్రాంక్లిన్, క్వాయర్ డైరెక్టర్ శ్రీమతి దైద సరిత రవి, శ్రీమతి పుట్టల విజయ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పూర్వకంగా దేవుని ఆరాధించారు.

# కార్పొరేట్ విద్యకే సీఎం ప్రాధాన్యం

- టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసచారి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కార్పొరేట్ విద్యకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన చేసిన వ్యాఖ్యలతో విశదమవుతుందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఒక గ్లోబల్ పాఠశాల ప్రారంభోత్సవంలో సిఎం ప్రభుత్వ పాఠశాలల పట్ల చేసిన వ్యాఖ్యలు ఆయనను కార్పొరేట్ విద్యా వ్యాపారానికి బ్రాండ్ అంబాసిడర్ గా నిరూపిస్తున్నాయని ఆయన విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా తన విద్యాభ్యాసం అంత ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో జరిగిందని చెప్పిన సీఎం లాంటి వ్యక్తి కార్పొరేట్ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం బాధాకరమన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అభ్యసనా సామర్థ్యాలు దాదాపు ఒకేవిధంగా ఉన్నాయని అసర్, నాస్ తదితర సర్వేలలో తేటతెల్లమైందని, కానీ



ఆ విషయాన్ని విస్మరించి కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే అభ్యసనా సామర్థ్యాలు లోపించాయని మాట్లాడటం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడానికే దోహదం చేస్తాయన్నారు. విద్యాశాఖ మంత్రి శాఖ ఉన్న ముఖ్యమంత్రి ఒక కార్పొరేట్ పాఠశాల ప్రారంభోత్సవానికి హాజరు కావడమే సమంజసంగా లేదని అది కూడా ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కార్పొరేట్ వ్యాపారాన్ని సమర్థిస్తూ, అక్కడ ప్రైవేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిపై ఖర్చు ఎక్కువగా అవుతున్నట్లు పేర్కొనడమంటే పరోక్షంగా ప్రైవేటీకరణను, కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించడంగానే భావించాలన్నారు. ప్రభుత్వ విద్యను కించపరి చేలా సిఎం చేసిన వ్యాఖ్యలను టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండించిందన్నారు.

రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారులు లేరు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత , ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ లేకపోవడం లోపాలు వీటిని సరిదిద్దేందుకు కృషి చేయకపోవడం శోచనీయమన్నారు. 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడో విడత బడ్జెట్ లో కూడా 8.22 శాతం దాటలేదని, యంగ్ ఇండియా, టిపిఎస్ పేరుతో జనాకర్షక పాఠశాలలు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### రంగా రెడ్డీ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డీ

**రంగా రెడ్డీ అక్షిత ప్రతినిధి:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్లోని నాంపల్లిలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, తదనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా సేవలందించి, ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని తెలిపారు. దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు. బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు కార్మిక, వ్యవసాయ, రక్షణ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## పిఏసిఎస్ కేంద్రాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**త్రిపురారం, అక్షిత న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో పిఏసిఎస్ కేంద్రాలను సందర్శించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రైతులతో కలిసి ధ్యానం పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్.రైతన్న పంట చేతికి వచ్చిన ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేయని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వ యాసంగి పంట ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర వహిస్తుంది.రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిట్నెస్ అంటూ వచ్చి



రాని ఆటలు ఆడుతూ రైతాంగ సమస్యలు గాలికి వదిలిలేశాడు.

మిల్లర్లు కూడా రైతులకు గిట్టుబాటు అందించడం లేదని ప్రశ్నించారు. మిల్లర్ల దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు వసూళ్లకు పాల్పడుతూ రైతులకు మిల్లర్లు గిట్టుబాటు ధర ఇవ్వకున్న నోరు మెదపకపోవడం అనుమానం తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తూ వసూళ్ల పర్వం రైతులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు గత బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల ధాన్యం కొనుగోలు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధు పథకం ద్వారా రైతులు చాలా సంతోషంగా ఉన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బంధు ఇవ్వకుండా రైతులకు మోసం చేసింది

అదే గత ఆర్ఎస్ పాలనలో రైతన్న రారాజు.. ఇదే కాంగ్రెస్ పాలనలో రైతన్న ఆర్తనాదాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే రైతులు భయపడే పరిస్థితి వచ్చింది తక్షణమే ధాన్యం కేంద్రాలను ప్రారంభం చేసి రైతుల వరి ధాన్యాన్ని తక్షణమే కొనాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, కామిరెడ్డి కృష్ణారెడ్డి, కామిరెడ్డి చంద్రారెడ్డి, అనుముల సత్తిరెడ్డి, బాత్కు నాగయ్య, కంటిపూడి రామారావు, పజ్జూరి పాపయ్య, గూర్పు కోటిరెడ్డి, నగిరి వెంకన్న, చింతకాయల యాదయ్య, షేక్ దస్తగిరి, విజయ్, తాటికొండ తిరుపతయ్య, శివకుమార్, బురాన్, గణేష్ తదితర ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబూజగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలో మెయిన్ రోడ్ నందు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ యండి



రెహానా బేగంతో కలిసి మహనీయుడు భారత మాజీ ఉప ప్రధాని బాబూజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, యండి కమల్ పాషా, కౌన్సిలర్ లు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి,గ్రాడ్ మౌలాలి, నాయుడు వెంకటేశ్వరరావు, కనపర్తి కుమారి,ఐ శ్రీను,రవి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**వికారాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో తాజాగా నిర్వహించిన దాడుల్లో రేషన్ బియ్యం అక్రమ నిల్వలను పట్టుకోవడంతో పాటు, పేకాట స్థావరంపై దాడి చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా స్నేహ మెహ్రా, పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కేసుల వివరాలను వెల్లడించారు.

**రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై దాడులు:**

కుల్కచర్ల మండల కేంద్రంలో పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తున్నారనే సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా బృందం





మెరుపు దాడులు నిర్వహించింది. కుల్కచర్ల గ్రామానికి చెందిన అంగడి ప్రదీప్ (38) తన నివాసంలో నిల్వ ఉంచిన 38 బస్తాల (1900 కిలోలు) బియ్యాన్ని, అలాగే ముగుద రవితేజ (28) తన దుకాణంలో దాచిన 31 బస్తాల (1550 కిలోలు) బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 34.5 క్వింటాళ్ల ప్రభుత్వ బియ్యాన్ని సీజ్ చేసి, నిందితులను కుల్కచర్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినట్లు ఎస్పీ తెలిపారు.

## ఉద్యోగమిత్రను వినియోగించుకోవాలి

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సిపి రష్మీ పెరుమల్ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు గాను త్వరలో నిర్వహించనున్న ఉద్యోగ మిత్ర కార్యక్రమంలో భాగంగా రాయపోల్ మండల కేంద్రంలోని నిరుద్యోగ యువతీ




యువకులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాయపోల్ ఎస్సై మానస సూచించారు. ఇందుకు సంబంధించిన లింకులని ఇప్పటికే అన్ని గ్రామాల వాట్సాప్ గ్రూపులలో పంపించామని ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు.





## మియాపూర్‌లో ఎమ్మెల్యే గాంధీచే చలివేంద్రం ప్రారంభం

**మియాపూర్ అక్షిత ప్రతినిధి:** భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుక ముఖ్యఅతిథిగా విచ్చేసిన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే చైర్మన్ అరికెపూడి గాంధీ ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మియాపూర్ డివిజన్ పరిధిలోని రాజారామ్ కాలనీలో రఘునాథ్ రావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ , బాలింగ్ గౌతమ్ గౌడ్ లు ముఖ్యఅతిథులు గా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాటి శ్రీకాంత్, శ్రీనివాస్ యాదవ్ ,చంద్రకాంత్ పాల్గొన్నారు.అనంతరం భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి 118వ జయంతిని పురస్కరించుకుని, ఎమ్మెల్యే వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రఘునాథ్ రావుని అభినందించారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఈ కఠినమైన ఎండల్లో ప్రజలకే కాకుండా, మూగజీవాలకు మరియు పక్షులకు కూడా మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రాజారామ్ కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గురువుకు సత్కారం... పదవీ విరమణ సన్మానం

**చదువుల తల్లి విగ్రహ ఏర్పాటుకు రూ. 50 వేల విరాళం.**

**పాఠశాలలో కళావేదిక ప్రారంభం.**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి మండలం తుంబూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ చేసిన దయాకర్ రెడ్డి దంపతులను ఆదివారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి దంపతులచే పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విద్యాభివృద్ధికి ఇది చిహ్నంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో భాగంగా దయాకర్ రెడ్డి కుమార్తె, అల్లుడు మౌనసాహితి, సాత్విక్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం రూ.50,000 విరాళాన్ని



ప్రకటించారు.అదేవిధంగా, చీకటి సీతారామయ్య స్మారకార్థం "స్మారకకళావేదిక"నుప్రారంభించారు. ఈ వేదికను వారి భార్య రఘుపతమ్మ పేరుమీదుగా, వారి కుమారుడు చీకటి చిట్టి రావు నిర్మించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన పలువురు, దయాకర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఆర్. శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లిదండ్రులు,సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామకృష్ణ గణేష్ ఉత్సవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కూకట్‌పల్లి, అక్షిత ప్రతినిధి:** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను రామకృష్ణ గణేష్ ఉత్సవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కమిటీ అధ్యక్షుడు భార్గవ్, కార్యదర్శి నందు, ట్రెజరర్ అశ్విత్ నాయకత్వంలో సుమారు 50 మంది సభ్యులు పాల్గొని వేడుకలను ఉత్సాహంగా జరిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పురేందర్ రెడ్డికి శాలువాతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు తినిపించారు.



కార్యక్రమంలో సత్యనారాయణ, గణేష్, తాండవ కృష్ణ, శ్రీధర్, సుధాకర్, సంజీవరెడ్డి, ప్రసాద్, జి. నర్సింగరావు, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, ఈ. రాజేందర్, కాశీనాథ్ యాదవ్, సి.కె. రెడ్డి, అరవింద్ రావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం నర్సింగరావు, ప్రసాద్, శ్రీధర్ రావు, గణేష్ ఆధ్వర్యంలో భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.యూత్ కమిటీ సభ్యులు, అభిమానులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండు రోజులుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శ్రమించిన స్నేహితులు, కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, పత్రికా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు కాలనీవాసులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## కల్లూరులో పండిత్ దీన్ దయాళ్ మహా ప్రశిక్షణా అభియాన్- 2026 కార్యక్రమం

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కల్లూరు పట్టణంలో ఆదివారం రోజు కల్లూరు మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ అధ్యక్షతన



ఘనంగా నిర్వహించిన పండిత్ దీన్ దయాల్ మహా ప్రశిక్షణా అభియాన్- 2026 కార్యక్రమం ఎంతో విజయవంతంగా సాగింది.

ఈ శిక్షణా తరగతుల్లో జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు విస్తృతంగా మాట్లాడి, పార్టీసిద్ధాంతాలు, కార్యకర్తల బాధ్యతలు, గ్రామస్థాయి నుండి దేశస్థాయి వరకు బలమైననిర్మాణంఅవసరంపై స్పష్టంగా మార్గనిర్దేశం చేశారు. ఆయనప్రసంగంకార్యక్రమానికిప్రధానఆకర్షణగానిలిచింది.తదుపరి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.వి. రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తావెంకటేశ్వరరావు, ప్రశిక్షణా మహా అభియాన్ కో-కన్వీనర్ ఆపతి వెంకట రామారావు,ప్రబారి కొటమర్తి సుదర్శన్ సంక్షిప్తంగా మాట్లాడి, కార్యకర్తలకు ఉత్సాహం నింపుతూ తమ సూచనలుఅందించారు.ఈకార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, శిక్షణా తరగతులను శ్రద్ధగా ఆలకించడం విశేషం. సంఘటిత శక్తితో పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.


## లక్ష్మాపురంలో గ్రామ సర్పంచ్ చేత సిసి రోడ్లు ప్రారంభం

**మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు సర్పంచ్ హామీ**

**లక్ష్మాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యం**

**లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ గుగులోత్ రవీందర్ నాయక్**

**నాగారం,అక్షిత న్యూస్:** మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతుందని నేపథ్యంలో గ్రామంలో నిర్మించిన సిసి (సిమెంట్ కాంక్రీట్) రోడ్లను గ్రామ సర్పంచ్ గుగులోత్ రవీందర్ నాయక్ స్వయంగా ప్రారంభించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య నేతృత్వంలో ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఉత్సాహం, హర్షధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మా లక్ష్మాపురం గ్రామ ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారములు, ఈరోజు మన గ్రామ అభివృద్ధి పథంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచే రోజని, గ్రామ సర్పంచ్ గా నేను స్వయంగా ఈ సిసి రోడ్లను ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణం కేవలం ఒక పని మాత్రమే కాదు, ఇది గ్రామ ప్రజల అవసరాలను తీర్చే ఒక ముఖ్యమైన అడుగని, గతంలో మన గ్రామంలో కొంత మేరకు రోడ్ల లేమితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వర్షాకాలంలో బురద, నీటి నిలువలు, రాకపోకల సమస్యలు తీవ్రంగా ఉండేవని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు చాలా కష్టాలు అనుభవించారని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఈసీసీ రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమం మన గ్రామ ప్రజలందరి భాగస్వామ్యంతో, సమిష్టి కృషితో సాధ్యమైందని, ప్రతి ఒక్కరి సహకారం వల్లే ఈరోజు మనం ఈ స్థాయికి చేరుకున్నామని అన్నారు. అందుకే ఈ విజయాన్ని నేను నా విజయంగా కాకుండా, లక్ష్మాపురం గ్రామ ప్రజలందరి విజయంగా భావిస్తున్నానని తెలిపారు. ఈసీసీ రోడ్లు గ్రామంలో రాకపోకలను సులభతరం చేస్తాయని, పరిశుభ్రతను మెరుగు పరుస్తాయని, వర్షాకాలంలో సమస్యలను తొలగిస్తాయని, గ్రామానికి ఒక కొత్త రూపును తీసుకొస్తాయని, ఇది మన అందరి జీవన ప్రమాణాలను పెంచే ఒక ముఖ్యమైన అభివృద్ధిగా చూడవచ్చని అన్నారు. ముందు ముందు మన గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని, ప్రతి వీధిలో రోడ్లు, కాలువలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక



సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తానని, గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం నా లక్ష్యమని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని, నిర్మించిన సదుపాయాలను కాపాడుకోవడం, గ్రామ పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మనం అందరం కలిసి పనిచేస్తేనే మన గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మీరు నాపై ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, గ్రామ ప్రజల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ నాకు కావాలని, మన లక్ష్మాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్ లు, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ సీనియర్ నాయకులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## అపోహలు కాదు.. అవగాహన అవసరం

**మహిళల ఆరోగ్య రక్షణకు హెచ్‌విపి వాక్సినేషన్...**

**హెచ్‌పీవీ వ్యాక్సిన్ కరపత్రాలను ఆవిష్కరించిన ఈరవత్రి రాజశేఖర్**

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో మహిళల ఆరోగ్య రక్షణకు కీలకమైన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై అవగాహన కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఈఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ కరపత్రాలను ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ఘనంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిని అరికట్టడంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపట్టిన ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంపై ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ప్రత్యేకంగా బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని, భవిష్యత్తులో వచ్చే ప్రాణాపాయ వ్యాధులను ముందుగానే నివారించుకోవచ్చని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ వ్యాక్సినేషన్ అత్యవసరమని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రేరణతో అభిమానులు సమాజ సేవలో ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ప్రజల ఆరోగ్యంపై ఇంతటి చైతన్యం తీసుకురావడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేయాలని అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ మరియు ఈఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. మహిళలు ఎటువంటి భయాలు, అపోహలు లేకుండా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సజ్జ సాయికుమార్, జనరల్ సెక్రటరీ సాయికుమార్, సెక్రటరీ వంశీ, స్ఫూర్తి సేవా సొసైటీ అధ్యక్షులు రాస ఆనంద్, అలాగే ఈఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, అర్గుల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ టి.వి. పుల్లంరాజు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షునిగా డాక్టర్ తోకచిచ్చు వెంకట పుల్లంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం ఖమ్మం పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల పీఆర్ హోటల్ బాంక్వెట్ హాల్‌లో జిల్లా కమిటీ మహిళా యువజన సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. రాష్ట్ర కమిటీ ప్రతినిధి ప్రతికంఠం దేవేందర్ రాజు ఎన్నికల అధికారిగా ఆదూరి కళాధర్ రాజు పర్యవేక్షకులుగా ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.

అధ్యక్షునిగా డాక్టర్ పుల్లంరాజు గతంలో ఖమ్మం పట్టణ జిల్లా రాష్ట్ర కార్యదర్శిగా అలాగే ఖమ్మం భట్రాజు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడిగా విశేష సేవలందించిన డాక్టర్ పుల్లంరాజును జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్ను




కున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. జిల్లాలో పలు ఆధ్యాత్మిక స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఆయన ప్రత్యేకత.ప్రధాన కార్యదర్శిగా సరికొండ రవికిరణ్ రాజు కోశాధికారిగా తంగెళ్ల వినోభారాజు తో పాటు మరో 18 మందితో కూడిన నూతన జిల్లా కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మహిళా విభాగం అధ్యక్షురాలుగా అంపోజ్వాలం అరుణాదేవి కార్యదర్శిగా రాళ్లబండి నిర్మల కోశాధికారిగా సరికొండ విజయలక్ష్మి తో పాటు మరో 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:**

దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర 2వ మహాసభలు ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించనున్నట్లు మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ, దళితుల హక్కుల




పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం సాధన కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. మహాసభల్లో దళితులపై జరుగుతున్న దాడులు, అసమానతలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, జిల్లా అధ్యక్షుడు మామిడి గోపి, మున్సిపల్ వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత, సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొడగొని సాంబయ్య, మద్దెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మాజీ ఎంపీ పోతుగంటి రాములు**

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోతుగంటి రాములు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి ,ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ రాంపురం ,సీనియర్ నాయకులు రాజేష్ , శ్రీశైలం , శివానంద్ పాల్గొన్నారు.

